# త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తికావాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్







**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్ట్ 05**

ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి, చందక గ్రామాల్లో నిర్మితమవుతున్న గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తికావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గుత్తేదారులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిర్మాణాల కు అవసరమైన ఇసుక, సిమెంట్, నీటి సరఫరా కొరత లేకుండా చూస్తామని, రానున్న మూడు మాసాల్లో నిర్మాణాలు పూర్తికావాలని కలెక్టర్ ఆదేశించారు. సోమ వారం ఉదయం విశాఖ రూరల్, భీమిలి, ఆనందపురం మండలాలను జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆనందపురం మండలం గొట్టిపల్లి రెవిన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 20,23, చందక గ్రామంలోని సర్వే నెంబర్ 4లో వేసిన గృహ నిర్మాణాల లే అవుట్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలం లోని గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యే లా చర్యలు చేపట్టాలని గుత్తేదారులను, గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణాలకు సిమెంట్ కొరత లేదని, నీటి సరఫరా, ఇసుక సమస్యను పరిష్క రిస్తామని గుత్తేదారులకు కలెక్టర్ ఈ సందర్భం గా హామీ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని, అధికారులు, సిబ్బంది, వర్క్ ఇన్ స్పెక్టర్లు అధిక ప్రాధాన్యత ఇస్తూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. అంతకుముందు విశాఖ రూరల్ ఋషికొండ పరిధిలోని రామానాయుడు స్టూడియో వద్ద గల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం భీమిలి ఇసుక డిపోను కలెక్టర్ సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న నూతన ఉచిత ఇసుక సరఫరా విధానం పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల అవసరాలకు తగిన విధంగా ఇసుకను నిల్వ చేసుకోవాలని, సజావుగా, సులభతరంగా ఉచిత ఇసుక సరఫరా కావాలని పేర్కొన్నారు. ఇసుక డిపోలో నిల్వలు గురించి గనుల శాఖ ఉప సంచాలకులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో గృహ నిర్మాణ శాఖ పీడీ డి.అఖిల, గనుల శాఖ డీడీ డా. డిఇవిఎస్ఎస్ ఎన్ రాజు, తహసీల్దార్ శ్యాంప్రసాద్,ఎంపీడీఓ అప్పలనాయుడు, ఈఈ సత్యనారాయణ, డీఈలు రామకృష్ణ, సూర్యప్రకాశ్, సీతారాం, ఏఈ సూర్యప్రకాశ రావు, ఇతర ఏఈలు,వర్క్ ఇన్స్పెక్టర్లు,ఎమినిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## సీతే గీత దాటితే..!

# నష్టానికి బాధ్యులెవరు

**కాసులకు కక్కుర్తి,,,దాదులకు అడ్డు"కట్ట"లు**
**విద్యార్థుల కష్టాలు ఆర్టీవో కు పట్టవా,,**
**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థలు**
**అధికారుల రూటే సప"రేటు" -"కట్టలు"తెంచిన నిబంధనలు**

**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 5**

ఆర్టీవో నిబంధనలను ప్రక్కదోవ పట్టిస్తున్న పలు విద్యాసంస్థలు. ఆదాయం ముఖ్యం ఆచరణ శూన్యం. కడితే గుడి కట్టాలి లేదా బడి కట్టాలి అనే నానుడికి బలం చేకూరుస్తున్న కొన్ని విద్యాసంస్థలు.నగర నడిబొడ్డున అదే తీరు నగర శివారున అదే తీరు అదే సర్కారు వారి తీరు.ఏదైనా సంఘటన జరిగితేనే గాని ప్రభుత్వ నియమ నిబంధనలు బయటకు రావు.అలా జరిగే వరకు సర్కారు వారు బయటకు రారు.వివరాలలోనికి వెళితే నగర శివారు స్కూల్ లపై గాని బస్సుల యొక్క సామర్థ్యత పై గాని పర్యవేక్షణ లేకపోవడం కారణమైతే. ఆర్టిఏ నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్ బస్సు యొక్క సామర్థ్యం మించి విద్యార్థులను స్కూళ్లకు తరలించడం విమర్శలకు తావిస్తున్నాయి. కారణాలు ఏమైనప్పటికీ జరగకూడని సంఘటన జరిగినట్లయితే






బాధ్యులు ఎవరు! స్కూల్ విషయంలో స్కూల్ బస్సు విషయంలో తరచూ నిర్లక్ష్యంతో జరుగుతున్న సంఘటనలు విద్యార్థుల ప్రాణాలను హరిస్తున్నాయి. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా తరచూ ఆర్టిఏ అధికారులు తనిఖీలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను తరలిస్తున్న విద్య సంస్థల వాహనాలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆరిలోవలో ప్రతి వీధిలో ఒక స్కూలు ఉండడం విద్యార్థులు స్కూలుకి వెళ్లే సమయంలో రోడ్లు రద్దీగా ఉండడం అటువంటి సమయంలో స్కూల్ బస్సులో సామర్థ్యానికి మించి విద్యార్థులను తీసుకుని వెళ్లడం కష్టతరంగా మారింది. విద్యార్థులను విద్యాసంస్థలు నియమించిన సమయానికి బస్సులు రాకపోవడం,పని భారం,రోడ్ల రద్దీ, సమయాభావం, ఒత్తిడి ఎక్కువ కావడంతో డ్రైవర్లు ఒకింత అసహానానికి లోనవుతున్నారు. కొన్ని విద్యాసంస్థలకు బస్సుల కొరత కారణంగా బస్సులను ఏర్పాటు చేయక ఉన్న బస్సులలో విద్యార్థులను కిక్కిరిసి తరలించడం స్కూలుకి తీసుకురావడం జరుగుతుంది. అలాంటి సంఘటనే ఆరిలోవ లో గల" సీతాంజలి హై స్కూల్" బస్సులో నిబంధనలకు విరుద్ధంగా కిక్కిరిసిన విద్యార్థులతో విద్యార్థులను తరలిస్తున్నారు.ఇలాంటి వారిపై చర్యలు చేపట్టాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు.

## హెచ్.పి "గ్యాస్ కేంద్రం నిర్వాహకులు"

# ఈకేవైసీ చేయాలి

**డిప్యూటీ తహసిల్దార్ కుమార స్వామి**
**ఈ కేవైసీ కేంద్రం నిర్వాహకులకు ఆదేశాలు.**
**లేదంటే ఈకేవైసీ కేంద్రం సీజ్ చేస్తాం**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని హెచ్.పి గ్యాస్ కేంద్రంలో నిలిపివేసిన ఈ కేవైసీని మంగళవారం నుండి ప్రారంభించాలని లేదంటే గ్యాస్ కేంద్రం సీజ్ చేస్తామని గూడెం కొత్తవీధి డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి హెచ్చరించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా గూడెం కొత్తవీధి హెచ్.పి గ్యాస్ కేంద్రం నిర్వాహకులు గత నాలుగు రోజులుగా ఈ కేవైసీ చేయకపోవడం పట్ల పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని తక్షణం హెచ్పీ గ్యాస్ కేంద్రం లో మంగళవారం నుండి ఈ కేవైసీ చేయాలని లేదంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ బండలు ఉచితంగా ఇవ్వనున్న నేపథ్యంలో ఈ కేవైసీ అనేది తప్పనిసరి అని దీనిని హెచ్.పీ గ్యాస్ కేంద్రం నిర్వాహకులు ఉచితంగా చేయాల్సిన అవసరం ఉందని అయితే అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తీసు కుంటున్నారని సమాచారం ఉందని అలాగే వివిధ పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయని ఈ నేపథ్యంలో గత నాలుగు రోజులుగా గ్యాస్ కేంద్రం మూసివేసి నిర్వాహకులు ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.తక్షణం హెచ్పి గ్యాస్ కేంద్రం నిర్వాహకులు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈకేవైసీ చేయడంతో పాటు గ్యాస్ సరపర కూడా చేయాల్సిన బాధ్యత హెచ్పీ కేంద్రం నిర్వాహకుపై ఉందన్నారు.ప్రభుత్వ ఆదేశాలను మీరి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై



చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్.పీ గ్యాస్ కేంద్రం మేనేజర్ కృష్ణకు మౌలిక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికైనా గ్యాస్ కేంద్రం నిర్వాహకులు వెంటనే హెచ్ పి ఈ కేవైసీ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహాదేవ్,మరియు వీఆర్వో వసుపరి లింగాలు తదితరులు పాల్గొన్నారు.



# బొంతువలసలో బ్రిడ్జి నిర్మించాలి

**పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీలోని బొంతువలస దాని పరిసర గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణవంశీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బొంతు వలస గ్రామానికి ఆనుకొని సుమారు ఐదు గ్రామాలు ఉన్నాయని, ఎన్ని ప్రభుత్వాలు ఉన్నప్పటికీ బొంతువలస దాని పరిసర గ్రామాలలో సందర్శించిన దాఖలాలు లేవని ఆయన వివరించారు. బొంతువలస గ్రామానికి వెళ్లాలంటే వాగు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని గత రెండు సంవత్సరాల కాలంలో భారీ వరదలు కారణంగా ఐదుగురు చనిపోయారని, వర్షాకాలం వస్తే వరదలకు ఈ కాలువ దాటటానికి తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని, పిల్లలు పాఠశాలకు వెళ్లాలన్నా, ఉపాధ్యాయులు పాఠశాలకు రావాలన్న, గ్రామస్తులు బయటకు వెళ్లి సామాన్లు కొనుక్కోవాలని ఈ వాగు దాటాలని వర్షాకాలం వస్తే దిక్కుబిక్కుమంటూ భయపడుతూ కాల్వ దాటుతున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తపరిచారు. కావున జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం వారు స్పందించి బొంతువలస గ్రామానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, అలాగే, బొంతు వలసలు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఐదు గ్రామాల ప్రజలతో కలిసి వాగులో నించొని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ వీరోజి త్రిమూర్తులు, ఐదు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం జిల్లాలో విష జ్వరాల వ్యాప్తిని అరికట్టండి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న**

**కురుపాం, గరుగుబిల్లి పెన్ పవర్ ఆగస్ట్ 05**

జిల్లా లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి విషజ్వరాల బారి నుండి జిల్లా ప్రజానీకాన్ని కాపాడాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు, జిల్లా కలెక్టర్ ఆఫీసులో సోమవారం గ్రీవెన్స్ సెల్ సందర్భంగా ఆర్డిఓ హేమలత గారికి జిల్లాలో విషజ్వరాల తీవ్రతను అరికట్టాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాం ఇచ్చారు,.అంతకుముందు సోమవారం ఉదయం గరుగుబిల్లి మండలం పెద్ద గొడబ గ్రామంలో ఒక్కొక్క ఇంటిలో ఇద్దరు ముగ్గురు చొప్పున విష జ్వరాల బారిన పడి బాధపడుతున్న వారిని సిపిఐ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్వరాలతో జిల్లా ప్రజానీకం బాధపడుతుంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం చుస్తే ప్రజల ప్రాణాలు లెక్కలేనట్లు ఉందని,వెంటనే మన్యం జిల్లా లో హెల్త్



ఎమర్జెన్సీ ప్రకటించి ( డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ )లాంటి విష జ్వరాల వ్యాప్తి అరికట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, పెద గొడబ గ్రామానికి చెందిన చంద్రశేఖర రావు తో గ్రామాన్ని సందర్శించారు, ప్రభుత్వ ఆసుపత్రి లలో




ఒక బెడ్ పై ముగ్గురు చొప్పున జ్వర రోగులు పడుకొని చికిత్స తీసుకోవడం చూసి ఆందోళన వ్యక్తం చేసారు , ఇప్పటికి మూడు నెలలు నుండి మన్యం జిల్లాలోని అన్ని మండలాలలో విష జ్వరాలు విజ్రంభిస్తుంటే, వయస్సు తో నిమిత్తం లేకుండా మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో పిల్లలుతో సహా పెద్ద వారు కూడా చనిపోతున్నారన్న వార్తలు ప్రముఖ మీడియాల్లో ఘోషిస్తున్నా. అధికారులకు కనీస%ళి% జిల్లా ప్రజానీకం పట్ల కనికరం లేకుండా వ్యవహించడం బాధాకరమన్నారు,ప్రభుత్వ ఆసుపత్రి లో ఒక మంచం పై ఇద్దరు లేక ముగ్గురు ఉంది వైద్యం కోసం వచ్చార%ళి%టే సమస్య ఎంత తీవ్రముగా ఉందో అర్థమవుతుంది అన్నారు, జ్వర పీడితులకు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న మందులు చాలట్లేదని వివిధ సోషల్ మీడియా లో అనేక రోజుల నుండి వార్తలు వస్తున్నాయి,ప్రభుత్వ ఉన్నాధికారులు వెంటనే స్పందించి మన్యం జిల్లా లో లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి యుద్ధప్రాదిపదికిన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేసారు,మన్యం జిల్లాలో అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి, దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలి, రక్షిత మంచినీటీ సదుపాయాలు కల్పించాలి ఇప్పుడు ఉన్న మందులు చాలవు,దానితో పాటు ప్రవేట్ మందుల షాపుల్లో మందులు కొనుగోలు చేసి విష జ్వరాలను కట్టడి చేయాలనీ డిమాండ్ చేశారు.

# కళాశాలకు దగ్గరలో ఉన్న చెత్త డంపింగ్ యార్డును మార్చండి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆవేదన





**చింతపల్లి ,ఆగస్టు 5 పెన్ పవర్**

చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న చెత్తను వేసే డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి మార్చాలని, దాని పక్కనే ఉన్న పశు మాంస విక్రయాలు నిరోధించాలని సోమవారం స్థానిక తహసీల్దార్ టి రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ కే శ్రీనివాస్ లకు డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం స్థానిక విలేకరులతో పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమ కళాశాల ఆవరణలో చెత్తను వేసే డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల విపరీతమైన దుర్వాసన వస్తుందని, అంతేకాకుండా ఆ చెత్తను కాల్చినప్పుడు దాని నుంచి వచ్చే పొగ వల్ల శ్వాస కోస వ్యాధులతో పాటు అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే గోవులను వధించి పశుమాంస విక్రయాలు నిర్వహిస్తున్నారని, దీనివల్ల నిత్యం కుళ్ళిపోయిన మాంసం వాసనతో ఇబ్బంది పడుతున్నామని, దానికి తోడు వీధి కుక్కలు పెరిగిపోయి కుళ్ళిపోయిన గోవుల కళేబరాలను తమ వసతిగృహం చుట్టుపక్కల వదిలిపెడుతుండడంతో విపరీతమైన దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పలుమార్లు డంపింగ్ యార్డ్ ను మార్చాలంటూ ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకున్న ప్రయోజనం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ సమస్యను అర్థం చేసుకుని, కళాశాలకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను వేరే చోటకి మార్చాలని, అదే క్రమంలో సమీపంలో ఉన్న గో వధశాలను నిరోధించి, పసుమాంస విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకొని తమ ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు లైబ్రేరియన్ జగత్ రాయ్, పీడీ శివరాం కుమార్ పాల్గొన్నారు.

## బదిలీ తహసీల్దార్‌కు ఘనంగా వీడ్కోలు సన్మానం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 5**

ఎన్నికల నేపథ్యంలో కొయ్యూరు మండల తహసీల్దార్ గా వచ్చి నాలుగు నెలలు అనంతరం తిరిగి బదిలీ పై వెళుతున్న తహసీల్దార్ రాజేశ్వరరావు ను మండల రెవిన్యూ అధికారులు, సిబ్బంది ఆయన ను ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు స్థానిక రెవిన్యూ కార్యాలయం లో సోమవారం బదిలీ పై వెళ్లే తహసీల్దార్ ను డిప్యూటీ లు సీతారాం, ఆర్ ఓ ఆర్ డి టీ అప్పన్న తో పాటు ఎస్ ఐ రామకృష్ణ ఎంపీడీఓ లాలం సీతయ్య విఆర్ఓ సంఘ నాయకుడు పండయ్య సత్యనారాయణ లు ఆయనను దుశాలువా తో పుషగుచ్చం అందించి సన్మానించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమం లో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం నుండి ఇక్కడకు వచ్చి 4 నెలలు తహసీల్దార్ విధులు నిర్వహించి సార్వత్రిక ఎన్నికలు ఎటువంటి ఇబ్బంది లేకుండా దిగ్విజయం గా నిర్వహించి తిరిగి అదే జిల్లా కొండపల్లి మండలానికి ఇక్కడ నుండి బదిలీ పై వెళుతున్న ఆయన కు కొయ్యూరు మండల రెవిన్యూ, పోలీస్, పరిపాలన శాఖల సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ రామకృష్ణ, ఎంపీడీఓ సీతయ్య, సీనియర్ అసిస్టెంట్ దుమంతి సత్యనారాయణ, పండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 5**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్రోక్తముగా స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా జరిగాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు






**కురుపాం: పెన్ పవర్ ఆగస్ట్ 05**

కురుపాంలోని మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీమతి జె.సౌమ్యా జోస్ఫిన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కురుపాం, శివ్వన్నపేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాలు జరిగాయి. ఈ శిబిరాల్లో విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు జరిగాయి. వ్యాధులు ప్రభలే కాలం చేత న్యాయ వ్యవస్థ తరపున వివిధ శాఖల సౌజన్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు న్యాయమూర్తి సౌమ్యా జోస్ఫిన్ తెలిపారు.రావాడరామభద్రపురం, కురుపాం, మాదలింగి ఆసుత్రుల నుండి అధిక సంఖ్యలో స్పెషలిష్ట్ వైద్యులు హాజరై మెరుగైన చికిత్సలు అందించారు. కురుపాం హైస్కూలులో జరిగిన వైద్య శిబిరంలో 420 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు జరిపారు. 7 మందికి కళ్లద్దాలు అవసరంగా గుర్తించారు. శివ్వన్నపేట బహైస్కూలులో 70 మంది గ్రామస్థులకు, 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేసారు. కళ్లకు సంబందించి 7 విద్యార్థులకు ఇబ్బంది ఉన్నట్టు గుర్తించారు. వైద్యులు సిహెచ్. శంకర్రావు, బి. శోభారిణి, కె సుశీల్ కుమార్, ఆర్. సుకృత, కె. రమేష్, తనూజ, శ్రీధర్ ఇంకా ఆప్తాలమిక్ అసిస్టెంట్ వి.గౌరీ ఇతర సిబ్బంది వైద్య శిబిరాల్లో సేవలు అందించారు. న్యాయవాదులు బరాటం చంద్రమౌళి. కె. అశోక్ కుమార్, కోర్టు సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస్, 22 మంది పారా లీగల్ వాలంటీర్లు, పంచాయితీ కార్యదర్శి కె. చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు టి. శంకర్రావు, టి. పాండు వైద్య శిబిరాలలో పాలుపంచుకున్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**అరకులోయ పెన్ పవర్ 5**

మానవుల మనుగాడకు, జీవకోటి ప్రాణ రక్షణకు చెట్లు ఆవశ్యకమని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుని, వృక్షాలు మానవులకు జీవకోటి ప్రాణికి ప్రాణవాయువు అందిస్తుందని మొక్కలు నాటి వృక్షాలను రక్షించాలని పలువురు శాస్త్రవేత్తలు చెబుతున్న నిత్య సత్యం, అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థానిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవ పథకం (ఎన్ ఎస్ ఎస్) వృక్ష శాస్త్ర (బోటనీ) విభాగం అధ్యక్షతన సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ అధ్యాపకులు కలిసి మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలును నాటి వృక్షాలను రక్షించాలని అన్నారు. వృక్ష శాస్త్రం అధ్యాపకుడు లచ్చన్న మాట్లాడుతూ విద్యార్థులు విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పీ నాగబాబు వై విజయలక్ష్మి ఎం అనిత కుమారి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో పుష్ప జాతుల మొక్కలు నాటామన్నారు, ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దీనిలో భాగస్వాములు కావాలన్నారు, ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు, ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరి రాణి, ఎస్ రాజు, వి కామేశ్వరరావు, ఎస్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఏర్పాట్లపై చర్చించిన ఉపాధ్యాయ సంఘాలు

*ఆగస్టు 9న ఘనంగా ఆదివాసి దినోత్సవానికి సన్నద్ధం*



**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి/ చింతపల్లి/పెన్ పవర్, ఆగస్ట్ 5:**

ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని భారీ ఎత్తున ఏర్పాట్లు చేయడానికి గాను మండలంలో పనిచేస్తున్న పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండలంలోని ఆర్ వి నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆగస్టు 9 నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఏర్పాట్లు, తీసుకోవలసిన చర్యలు వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజల తరలింపు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.గిరిజన ప్రాంతంలోని అన్ని విభాగాలకు చెందిన గిరిజన ఉద్యోగులు ప్రజలు నాయకులు ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఉత్సవ వేడుకల్లో పాల్గొనే విధంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి ఉపాధ్యాయ సంఘం నాయకులు లోచల రామకృష్ణ,సాగిన పూర్ణచంద్రరావు,పాతుని రామరాజు, ముక్కలి కామేశ్వరరావు,కొర్ర మల్లేశ్వరరావు,రెడ్డి వెంకటేశ్వర్లు,కంకపాటి గణపతి రావు,నాదేల దారబాబు, ముట్టడం వీరయ్య దొర, బూడిద వీరబాబు,కిట్లంగి పెద్దబ్బాయి,సాగిన సత్యనారాయణ,కంకిపాటి కోటి భద్రం పడాల్ తదితరులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఆదివాసి జాతి ఔన్నత్యాన్ని, ఉన్నతిని చాటి చెప్పాలని నిర్ణయించారు.

# వారి సేవలు మరువలేనివి..

**నౌపడలో ఉచిత కంటి వైద్య శిబిరం.**

**నారాయణ కమలం శ్రేయోనిది వారికి ధన్యవాదాలు తెలుపుకున్న ప్రజలు.**

**విజయవంతమైందని ఆనందం వ్యక్తం చేసిన వైద్యులు.**

**శంకర్ ఫౌండేషన్ సేవలు మరువలేనివి. అంటున్న గ్రామస్తులు.**






**సంతబొమ్మాలి, పెన్ పవర్, ఆగస్టు 5.**

మండలంలో నౌపడ గ్రామంలో నారాయణ కమలం శ్రేయోనిధి వారి ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో స్థానిక రామమందిరంలో శంకర్ ఫౌండేషన్ వారిచే నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 119 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 35 మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించి వీరిని శస్త్ర చికిత్సలు కొరకు శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి కి తరలించారు. శంకర్ ఫౌండేషన్ వారి సేవలు మరువలేనివని, నారాయణ కమలం శ్రేయోనిది వారికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి రోటరీక్లబ్ శ్రీకాకుళంవారు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఓ.పరిమళ, ఎన్ నందిని, ఆప్తాల్మిక్ అధికారి ఎమ్ ఆర్ కె దాస్, శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్య సహాయకులు టి శివ ప్రసాద్ నారాయణ కమలం శ్రేయోనిధి కమిటీ సభ్యులు చెన్నూరు విజయానందరాజా, చెన్నూరు వైకుంఠరావు , లోపింటి జయకృష్ణారెడ్డి , చెన్నూరు దుర్గారావు,రేజేటి వెంకటరమణాచార్యులు,క్యాంప్ కోఆర్డినేటర్ టి రామారావు ,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పాలతోనే శిశువుకి సంపూర్ణ ఆరోగ్యం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 5**

తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కొయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి విజయకుమారి అన్నారు. తల్లి పాలవారోత్సవాల్లో భాగంగా కొయ్యూరు ప్రాజెక్ట్ పరిధిలో నున్న రాజేంద్రపాలెం, కొయ్యూరు లలో సోమవారం భారీ స్థాయి లో మండలంలో పనిచేసే కార్యకర్తలు అంతా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పి ఓ విజయకుమారి, వెలుగు పి డి గాంధీ ప్రసాద్, వైద్య మరియు పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రదర్శన జరిపారు. అనంతరం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం లో పలువురు గర్భిణీలకు సీమంతాలు జరిపి వారిని అశ్వీరధించారు.ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశం లో పి ఓ మాట్లాడుతూ... వారం రోజుల పాటు మండలం లో అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఈ తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు.తల్లి పాల వల్ల బిడ్డలకు కలిగే లాభాలు, ఆరోగ్య ప్రయోజనాలు పై గర్భిణీ, బాలింతలకు వివరించారు.తల్లి పాలతోనే బిడ్డ కు అన్ని పోషకాలు, విటమిన్స్ లభిస్తాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో వెలుగు పి డి గాంధీ ప్రసాద్ పి హెచ్ ఎన్ భవానీ, సూపరవైజర్స్ సునీతా, మహాలక్ష్మి, బాలమణి, కొండమ్మ, 120 మంది అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఈ ర్యాలీ మరియు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# దూరవిద్యలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలికలు) హెచ్ఎం పావని**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని దూరవిద్య విధానంలో చదువుకునే విద్యార్థులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని గూడెం కొత్తవీధి బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పావని తెలిపారు ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో ఈనెల 27 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అపరాధ రుసుముతో సెప్టెంబర్ తొమ్మిదో తారీఖు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఈ సమాచారాన్ని దూరవిద్యా ద్వారా చదువుకునే విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని కోరారు.



## బ్రహ్మ కుమారీస్ సంస్థ సేవలు అమోఘం

### పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రశంసలు





**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 5**

సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ లో బ్రహ్మ కుమారీస్ జాతీయ మీడియా సదస్సు విజయ వంతం కావాలని, బ్రహ్మ కుమారీస్ సంస్థ సేవలు అమోఘమని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రశంసించారు. బ్రహ్మ కుమారీ సంస్థ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ మౌంట్ అబూలో జరిగే జాతీయ మీడియా సదస్సు ను విశాఖ జర్నలిస్టులు జయప్రదం చేయాలని కోరారు. పలు అంశాలు మీద శేషణ్లు జరుగుతాయన్నారు. విశాఖపట్నం జర్నలిస్టులు ఈ సదస్సు విజయ వంతం చేయాలని కోరారు. అనంతరం నిర్వాహకులు ఆయనను, ఇతర అతిథులను శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

## శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పూజలోఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్






**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 5**

దక్షిణ నియోజవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారి గర్భాలయంలో పసుపు, కుంకుమ పలు సుగంధ ద్రవ్యాలతో స్వయంగా ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేష పూజ నిర్వహించి,ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, స్థానిక కూటమి వార్డ్ అధ్యక్షులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## విశాఖలో మిస్సయిన యువకుడు చంద్ర కాంత్ అరకులో శవంగా

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు :05**



విశాఖపట్నం కంచరపాలెం చెందిన చంద్రకాంత్ అనే యువకుడు విశాఖ లో మిస్ అయి అరకు బొందుగూడ చెరువులో శవంగా తెలియాడు తూ కనిపించాడు విశాఖ కంచరపాలెంకి చెందిన చంద్రకాంత్ అనే యువకుడు గత కొద్దిరోజుల క్రితం కనిపించకుండా పోవడంతో యువకుడు తండ్రి కోటేశ్వరరావు విశాఖ, అరకు, దుంబ్రిగు డ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు దర్యాప్తు చేస్తున్న పోలీసు లకు యువకుడు చంద్రకాంత్ అరకు, బోందు గుడ గ్రామ సమీపం లోని చెరువులో శవమై తేలియాడుతు న్నట్లు సమాచారం అందింది దీంతో సి.ఐ సి.హెచ్ రుద్ర శేఖర్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటికి తీసి మృతికి గల కారణాలపై దర్యాప్తును చేస్తున్నా రు కాగా చెరు వులో లభ్యమైన మృతదేహం చంద్రకాంత్ దిగా యువకుడు తండ్రి కోటేశ్వర రావు గుర్తించారు.

# 6న ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్ట్ 05 :**






స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఆగస్ట్ 6న విడుదల కానుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులకు తెలిపారు. నోటిఫికేషన్ జారీ నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుం దని, 13 వ తేదీ వరకు కొనసాగుతుందని ( ప్రభుత్వ సెలవు దినములు మినహా ) కలెక్టర్ చెప్పారు. ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రక్రియపై సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల కు చెందిన ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ సమావే శమయ్యా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నామినేషన్ల స్వీకరణ ఉదయం 11.00 గం.ల నుంచి మధ్యాహ్నం 03.00గం.ల వరకు ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాలకు చెందిన జెడ్.పి.టి.సిలు, ఎం.పి. టి.సిలు, మునిసిపాలిటీ సభ్యులు ఓటరుగా పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారిగా, జాయింట్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా,జిల్లా రెవిన్యూ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికా రిగా వ్యవహరించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించిన ప్రకటన గత నెల 30న విడుదల అయిందని, అప్పటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లో ఉందని కలెక్టర్ వివరిం చారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటి ఫికేషన్ ఆగస్టు 6న, నామినేషన్ల స్వీకరణ ఆగస్టు 13వ తేదీ వరకు ఉంటుందని అన్నారు. 14 వ తేదీన స్క్రూటినీ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. స్క్రూటినీ సమయంలో అన్ని సక్రమంగా ఉంటే ఆ నామినేషనును దాఖలు చేయడం జరుగుతుందని, లేనిచో తగిన కారణా లతో నామినేషనును తిరస్కరించడం జరుగు తుందని ఆయన వివరించారు. 16 వ తేదీ మధ్యాహ్నం 03.00గం.ల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని, అనం తరం ఎన్నికల బరిలో ఉన్న తుది అభ్యర్థుల వివరాలను నిర్ధారించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఆ తదుపరి బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభం అవు తుందని, ఈ ఎన్నికల్లో ఈ.వి. ఎం.లు ఉండబోవని, బ్యాలెట్ బాక్సులను వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ గుర్తుచేశారు. ఆగస్టు 30 వ తేదీ ఉదయం 8.00 గం.ల నుంచి సాయంత్రం 4.00 గం.ల వరకు పోలింగ్ ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వివరాలు రెండు రోజుల్లో తెలి య జేస్తామని అన్నారు. గతంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాల్లోనే ఈసారి ఎన్నికలు నిర్వహించేలా జిల్లా యంత్రాంగం అభిప్రాయ పడుతు న్నట్లు వివరించారు. సెప్టెంబర్ 03 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుం దని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజ కీయ పక్షాలు, సంబంధిత శాఖల అధికారులందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సమ యంలో కొత్త కార్యక్రమాలు గాని, శంకుస్థాప నలు గాని ఉండ రాదన్నారు. కోడ్ అమలులోకి వచ్చినందున వెంటనే అన్ని ప్రభుత్వ కా ర్యాల యాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు ఉండదని చెప్పారు. ఎన్నికలతో సంబంధం ఉన్న ఏ ఒక్క అధికారి జిల్లాలో గాని, ఇతర జిల్లాల్లో గాని రాజకీయ నాయకులకు సంబంధించిన ఎటు వంటి సమావేశాలకు హాజరు కాకూడదని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జాయిం ట్ కలెక్టర్ కె.మయూ ర్ అశోక్,ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి టి.సీతారామ మూర్తి, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో.. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడులు









**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 5**

జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది కలసి ఆగస్టు 4 న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. చోడవరం మండలం మరియు గ్రామం, గూనూరు వారి కల్లాలు వద్ద బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వారిపై చోడవరం ఎస్సై సూర్యనారాయణ వారి సిబ్బందితో రైడ్ చేసి, 4 గురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.40,500లు నగదు, పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాయకరావుపేట మండలం, గోపాలపట్నం గ్రామ సమీపంలో బహిరంగ ప్రదేశంలో కోతాట ఆడుతున్న వారిపై పాయకరావుపేట ఎస్సై జోగారావు వారి సిబ్బందితో రైడ్ చేసి, 5 గురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.5వేలు 500లు నగదు, పేక ముక్కలను, అలాగే కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో జెడ్.కొత్తపట్నం గ్రామ సమీపంలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వారిపై కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు వారి సిబ్బందితో రైడ్ చేసి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.5వేలు నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 72 కేసులు నమోదు, హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 215 కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపిన 32 మందిపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 343 కేసులు నమోదు చేసి, ఈ-చలానాగా రూ.1,06,880లు విధించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 6 కేసులు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, 4 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకుని, 2,300 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులు అసాంఘిక కార్యకలాపాల ను నియంత్రించాలని, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, సైబర్ క్రైమ్స్ గూర్చి మరియు నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## సీలేరు యూనియన్ బ్యాంకు బీసీ దేవేంద్ర సేవలపై ప్రశంస



గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 5: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం సీలేరు యూనియన్ బ్యాంకు పరిధిలో బ్యాంకు కరస్పాండెంట్(బీసీ)గా పనిచేస్తున్న జోరంగి దేవేంద్ర సేవలకు ప్రశంసలు దక్కాయి. దారకొండ,గుమ్మిరేవుల పంచాయతీల పరిధిలోని మారుమూలన ఉన్న కొండపై గ్రామాలకు సైతం బ్యాంకు సేవలను అందించారు.ఆర్థిక అక్షరాస్యతపై గిరిజనుల్లో అవగాహన కల్పించడంలో దేవేంద్ర కృషి చేశారు. దీంతో సోమవారం సాయంకాలం విశాఖపట్నంలో యూనియన్ బ్యాంకు జోనల్ స్థాయి సమావేశంలో దేవేంద్ర సేవలను గుర్తించి ఉన్నతాధికారులు ప్రశంస పత్రం అందజేశారు.

## స్నేహితుల దినోత్సవ వేడుకల్లో గంటా



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 05**

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన మిత్రులతో కలిసి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, స్నేహితులతో ఆనందాన్ని పంచుకు న్నారు. అనేక ఏళ్లుగా తన వెన్నంటి ఉంటూ ముందుకు నడిపిస్తున్న మిత్రులతో గడపడం సంతోషంగా ఉందని గంటా పేర్కొన్నారు. భవిష్యత్ లో కూడా తమ అనుబంధం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పి.సోమనాథ్, జాస్తి శ్రీకాంత్, రంగనాథ్, హరివర్మ, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, పుష్కర గణేష్, కళా హాస్పటల్ ఎండీ పి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నా రు.

## లక్ష్మీ నగర్ ప్రాథమిక పాఠశాలను విజిట్ చేసిన భవిత సెంటర్ సభ్యులు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 5**

జీవీఎంసీ 91వ వార్డు, లక్ష్మీనగర్, ఈ బ్లాక్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భవిత సెంటర్ ను రాష్ట్ర సహాయ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ అమ్మి నాయుడు మరియు జిల్లా సహాయ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ బి గీత విజిట్ చేశారు. ఈ మధ్యనే ఈ భవిత సెంటర్కు వచ్చిన లే మెటీరియల్ టి ఎల్ ఎం మొత్తమును క్వాలిటీ చెకింగ్ చేశారు. క్వాలిటీ బాగా ఉన్నట్లు ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిట్ట మోహనరావు ఐఇఆర్టిలు పూడి ధనలక్ష్మి మరియు ముర్రు మాధవి ఆయా రాజేశ్వరి పాల్గొన్నారు. చాలామంది దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీ.పీ.జే.ఏ ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ను ఆవిష్కరించిన జీ.వీ.ఎం.సీ కమిషనర్ సంపత్ కుమార్

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 05**




విశాఖ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (విపీజేఏ)ఆగస్టు 19, 20 తేదీలలో నిర్వహించనున్న185వ వరల్డ్ ఫోటోగ్రఫీ డే పోస్టర్ను సోమవారం ఉదయం జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి. సంపత్ కుమార్ ఆవిష్కరించారు. జీ.వీ.ఎం.సీ సహకారంతో ప్రతి ఏటా బీచ్ రోడ్ విశాఖ మ్యూజియం లో అట్టహాసంగా జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు19వ తేదీన ఉదయం 10:30 గంటలకు రెండు రోజుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పీఎన్. మూర్తి, కార్యదర్శి జి తిరుప తిరావు ఈ సందర్భంగా వెల్లడించారు. విశాఖ ఫోటో జర్నలిస్టులు ఈ ఏడాదిలో తన కెమెరా లో బంధించబడిన అద్భుతమైన చిత్రాలను ప్రదర్శించనున్నారని చెప్పారు. రెండు రోజుల పాటు విశాఖ వాసులతో పాటు, విజ్ఞానాన్ని వినోదాన్ని అందించే ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రముఖుల చేతుల మీదగా ప్రారంభించి రెండు రోజులపాటు వివిధ పాఠశాల నుండి విద్యార్థు లు, యువత, పర్యాటకులు కూడా సందర్శిస్తుం టారని వెల్లడించారు. పోస్టర్ ఆవిష్కరణలో విశాఖ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గంటాతో టీడీపీ ఇంచార్జీ సత్య భేటీ

## స్థాయి సంఘం, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చ





**విశాఖ సిటి, పెన్ పవర్,, ఆగష్టు 5: :**

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో టీడీపీ ఇంచార్జీ దామచర్ల సత్య సోమవారం ఎం.వి.పి.కాలనీ లోని గంటా శ్రీనివాసరావు నివాసంలో భేటీ అయ్యారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి ఇద్దరూ కొంతసే పు ముచ్చటించారు. జీ.వీ.ఎం.సీ స్థాయి సంఘం ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుచు కునేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయా లన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల గురించి, విజయం సాధించడానికి ఏ రకంగా ముందుకు వెళ్లాలనేది మాట్లాడుకున్నారు. గెలుపే లక్ష్యంగా ఈ రెండు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూ హాలను చర్చించారు. స్థాయి సంఘం ఎన్నికల్లో 10 స్థానాలకు పోటీ చేయబోయే అభ్యర్థులను ఇప్పటికే ఖరారు చేయగా, బుధవారం ఎన్నిక జరగనుంది. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యన్నారా యణ, ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ కోరాడ రాజబాబు, భైరా దిలీప్ చక్రవర్తి, తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు తదితరులు ఆసక్తి చూపుతున్న విషయం తెలిసిందే. ఈ రెండు ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇవ్వాలన్నారు.గంటాను కలిసిన స్థాయి సంఘం అభ్యర్థులు,భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వును స్థాయి సంఘం చైర్మన్లుగా పోటీ చేస్తున్న పి.వి.నరసింహం, బొమ్మిడి రమణ, బల్ల శ్రీను, గొలగాని వీరారావు, విల్లూరి భాస్కరరావు, నొల్లి నూకరత్నం శనివారం ఆయన నివాసంలో కలిశారు. అత్యధిక మెజారి టీతో పది చైర్మన్ పదవులను దక్కించుకోవాలని గంటా అన్నారు. విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాన్ని అభ్యర్థులతో చర్చించారు. గంటా శ్రీనివాసరావును కలిసిన వారిలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీ.డీ.పీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## వాయనడ్ వరద బాధితులకు ఆర్థిక సహాయం



**అరకులోయ పెన్ పవర్ 5:**

కేరళలో కొండ సరియలు విరిగిపడి పరణించిన కుటుంబీకులకు సిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం, అరకువేలీ సీపీఎం మండల కమిటీ ఆధ్యర్యంలో మండలకేంద్రంలో సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కిల్లోసురేంద్ర సీపీఎం పార్టీ జిల్లా కార్యద్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు. ఆధ్యర్యంలో 10428 రూపాయలు విరాళాలు సేకరించి కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి పంపుతామని సిపిఎం నాయకులు తెలిపారు, మండల కేంద్ర ప్రజలు విరాళాలు అందించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు, ఇటీవలి కేరళ వాయనాడ్ లోని భారీవర్షాల కొండచరియలు విరిగిపడి 300 పైగా ప్రజలు మరణించారు, 1700 మందికి పైగా నిరాశ్రయులు అయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రకృతి విపత్తుగా ప్రకటించి బాధితులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో పద్మపురం ఉపచర్పంచ్ జే.బాగత్రాం సిపిఎం.నాయకులు,జగన్నా,నానిబాబు, సీహేష్.గురుమూర్తి. కొగే స్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పారా అథ్లెట్ విజేతలకు అ అభినందనలు

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 05 :**





కంఠీరావ స్టేడియం వేదికగా జూలై 15 నుంచి 17 వరకు బెంగుళూరు లో జరిగిన జాతీయ స్థాయి జూనియర్ %ఇ% సబ్ జూనియర్ పారా అథ్లెటిక్స్ చాంపియన్షిప్ 2024 లో గెలుపొందిన పారా అథ్లెటిక్స్ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ సోమవారం అభినందించారు. బెంగళూరు వేదికగా జరిగిన ఈ ఛాంపియన్షిప్ లో విశాఖపట్నం జిల్లాకు చెందిన క్రీడాకారులు కె.తేజ శ్రీ లాంగ్ జంప్ లో బంగారు పతకం,100 మీటర్లు లో రజత పతకం, ఏం..సాయి నిఖిల్ గౌతమ్ 1500 జూలై 15 నుంచి 17 వరకు బెంగుళూరు మీటర్లులో కాంస్య పతకం, జి.సూర్య రోహిత్ 100మీటర్లు లో కాంస్య పతకం, 400మీటర్ల లో కాంస్య పతకం, బి .లక్ష్మణ 100మీటర్లు లో రజతం,400మీటర్లు లో బంగారు పతకం, కె. గౌతమ్ 400మీటర్లురజతం,లాంగ్ జంప్ లో బంగారు పతకాలు సాధించారు.

ఈ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని విశాఖపట్నం జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ గిరీష్ గారు ,పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సెక్రటరీ వి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు

### శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,ఆగస్టు 5**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ స్థాయి జడ్పిటిసిలు ,ఎంపీపీలు, ఎంపీటీసీ లతో పాడేరు లో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి చిన్నాశ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి చిన్న శ్రీను మరియు విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించారు.కావున ప్రతి ఒక్క జెడ్పీటీసీ లు,ఎంపీటీసీలు అందరు కలిసికట్టుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థినీ గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,మాజీ పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి ఐదు మండలాల జడ్పిటిసి,ఎంపీపీలు,మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మీడియా సదస్సు రాజస్థాన్‌లో నిర్వహణ

### -బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరీ

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 5**




రాజస్థాన్ రాష్ట్రంలో గల మౌంట్ అబూ లో గల ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవి ద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రం వద్ద జాతీయ మీడియా సదస్సు జరుగుతుందని బ్రహ్మ కుమారీ స్ సంస్థ ప్రతినిధి రామేశ్వరూ తెలిపారు. ఆమె సోమవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26వ తేదీ నుండి 30 వ తారీఖు వరకు జరగబోయే జాతీయ మీడియా సదస్సుకు విశాఖ జర్నలిస్ట లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. దేశం నలు మూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారు అన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత పాత అవగాహన కల్పిస్తారు. విశాఖలో గల ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ చానల్స్ మీడియా ప్రతినిధులను ఆహ్వాని స్తున్నాం అన్నారు. మానసిక, శారీరక దృఢత్వం కోసం సూచనలు, సలహాలు ఇస్తారు అన్నారు. ఈ సదస్సులో రాజ యోగ ధ్యానం, తదితర శేషన్లు జరుగుతాయి అన్నారు. సెప్టెంబర్ 27 న ఆరోగ్యకర - సంతోష కర సమాజం ఆధ్యాత్మిక సాధికారత - మీడియా పాత్ర అంశం మీద జాతీయ సదస్సు జరుగుతుంది అని పేర్కొ న్నారు. ఇక 28 న పాజిటివ్, నెగెటివ్ డ్యిమెన్షన్ ఆఫ్ సోషల్ మీడియా అంశం మీద ప్లీనరీ శేషన్ వుంటుంది అన్నారు. న్యాయ వాదులు, వ్యాయ మూర్తులు, మీడియా ప్రతినిధులకు పలు అంశాలు మీద శేషన్లు వుంటాయి. ఆధ్యాత్మిక ఉన్నతి తో పాటు, క్రమశిక్షణ తోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. సెప్టెంబర్ 24 న విశాఖలో మీడియా ప్రతినిధులు బృందం రైలులో రాజస్థాన్ బయలు దేరుతారు అని తెలిపారు. సెప్టెంబర్ 29 న అక్కడ పలు ప్రాంతాలకు సైట్ సీయింగ్ కూడా వుంటుంది అన్నారు. బ్రహ్మ చేత తపస్సు చేయించిన మౌంట్ అబూ పరమ శివుని ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుంది అన్నారు. ఆగస్టు 3 న జాతీయ అవయవ దాన దినోత్సవం జరిగింది అని గుర్తు చేశారు. దేశంలో మధుమేహం కారణంగా కిడ్నీ తదితర వ్యాధులు ప్రబలుతు న్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అవయవ దానం కోసం ముందుకు రావాలి అని కోరారు. దానం చేసే వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 వేల ఆర్థిక సాయం చేస్తుంది అన్నారు. బ్రహ్మ కుమారీ సంస్థ సభ్యులు కూడా అవయవ దానం చేసారు అని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక భావాలు వుండే వారు అందరూ అవయవ దానం కోసం ముందుకు రావాలి అని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శక్తి కేంద్రం బ్రహ్మకుమారీ సంస్థ పేరు గాంచింది అన్నారు. బ్రహ్మ కుమారీ సంస్థ ప్రపంచవ్యా ప్తంగా 142 దేశాల్లో ఆధ్యాత్మిక ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సీతల్ మాట్లాడుతూ, జాతీయ అవయవ దానం దినోత్సవం సందర్భంగా వీర మరణం సర్టిఫికెట్, మూడు లక్షల మంది రోగులు అవయవాలు కోసం ఎదురు చూస్తున్నా రు అని తెలిపారు. కాబట్టి, ప్రజలు అవయవ దానం కోసం ముందుకు రావాలి అని కోరారు. సింహాచలం దేవస్థానం మాజీ ధర్మ కర్త గంట్ల శ్రీనుభాబు మాట్లాడుతూ, బ్రమకుమారిస్ సంస్థ ఏటా జాతీయ మీడియా సదస్సు నిర్వహించ డం అభినందనీయమన్నారు. ప్రపంచ వ్యాప్తం గా జరుగుతున్న విషయాలు ఈ సదస్సులో చర్చిస్తారు అన్నారు. అక్కడికి వెళ్ళిన వారు దివ్యానుభూతికి లోనవుతున్నారు అని తెలిపా రు. ఇది దేవ దూత ఆహ్వానంగా భావించాలి అని కోరారు. మంచి విషయాలు నేర్చుకునే వేదికను విశాఖ మీడియా ప్రతినిధులు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సమక్షంలో బ్రహ్మ కుమారీ సంస్థ పలు పర్వ దినాలలో లు కూడా నిర్వహిం చడం జరుగుతుంది అని గుర్తు చేశారు. పరమాత్ముని సందేశం ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మ కుమారీ సంస్థ విస్తృత ప్రచారం చేస్తున్నారు అన్నారు. అవయవ దానం పట్ల ప్రజల్లో అవగాహన ఇంకా పెరగాలి అని అభిప్రాయ పడ్డారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్టు నాగ రాజు పట్నాయక్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు శిక్షణ కోసం ఏటా బ్రహ్మ కుమారీ సంస్థ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్యం, ఆనందం తో కూడిన సమాజం చూడాలి అంటే మీడియా పాత్ర ఏమిటి అన్నది ఈ సదస్సులో చర్చిస్తారు అన్నారు. విశాఖ జర్నలిస్టులు ఈ సదస్సు విజయ వంతం చేయాలి అని కోరారు. ఏ ఎం సీ అనాటమీ హెచ్ ఓ డి డాక్టర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, అవయవ దానం కోసం ప్రజలు ముందుకు రావాలి అని కోరారు. బ్రహ్మ కుమారీ సంస్థ ఈ విషయంలో ఎంతో కృషి చేశారని కొనియా డారు. మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీ సంస్థ సభ్యులు సిద్దు, మురలీ కృష్ణ, సునీత, నారాయణ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధంగా అన్నా క్యాంటీన్లు

### జోన్ 2 పరిధిలో అన్నాక్యాంటీన్ లను పరిశీలించిన జెడ్ సి శైలజ వల్లి






**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 5**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్ల పై దృష్టి సారించింది.అనుకున్నట్టుగానే ఆగస్టు 15వ తారీఖున ప్రజలకు అన్నా క్యాంటీన్ సేవలను ప్రభుత్వం అందించనుంది.ఇదిలా ఉండగా శాసనమండలి ఎన్నికల సందర్భంగా అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ఎన్నికల నియమావళి అడ్డు కానుందా ! అనుకున్న సమయానికి అన్నా క్యాంటీన్ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశాఖ జోన్ 2 జెడ్ సి శైలజ వల్లి.తెలిపారు. పలు ప్రాంతాల్లో ఉన్న అన్నా క్యాంటీన్లను సోమవారం ఆమె పరిశీలించారు.

## కమనీయం సింహాచలం అప్పన్న కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 5**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింప జేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## వంచులలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ కేంద్రంలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈవోపీఆర్డి పాపారావు, డి డి వో సెక్రెటరీ సిహెచ్ రాజ్యలక్ష్మి దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామంలో దోమల నివారణకు పోగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.



# చొరవ చూపని పాలకులు చేతికందని మంచినీరు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5**

గూడెం కొత్తవీధి మండలంలోని దేవరపల్లి పంచాయతీ రామగడ్డ రోడ్డువీధి గ్రామంలో సోలార్ వాటర్ పంపు గత సంవత్సరం నుండి మరమ్మతులకు గురైందనీ,పంచాయితీ అధికారులకు విన్నవించుకున్న స్పందించలేదని,మంచినీటి కోసం కాలువలోని ఊటగడ్డ నీరు తెచ్చుకోనీ త్రాగడం జరుగుతుందని,భారీ వర్షాలుకు ఊట భావి కూడాను మట్టితో కూరుకుపొవడం జరుగుతుందని,రామగడ్డ రోడ్డు వీధి గ్రామస్తులు తెలిపారు. దీంతో మంచినీటి దొరకక 15 కుటుంబాల ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మని దేవరపల్లి సర్పంచ్,అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికి సంవత్సరం అయినా ప్రజా ప్రతినిధులు,అధికారుల్లో కనీస చలనం లేదనీ వాపోయారు. ఇప్పటికైనా మా గ్రామానికి సోలార్ విద్యుత్ పంపు సెట్ మరమ్మత్తయిన చెయ్యండి, ఊట బావికి ట్యాంకునైన నిర్మించండి అంటూ రామగడ్డ రోడ్డు వీధి గ్రామస్తులు గెమ్మల భాస్కరరావు,మర్రి రవికుమార్, తాంబేల నాగేశ్వరరావు,మర్రి ప్రసాద్,చిన్నమ్మి,అనురాధ, సంగీత కోరారు.

## గూడెం కొత్తవీధిలో ప్రత్యేక ఫాగింగ్ కార్యక్రమం

**ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 5**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఫాగింగ్ యంత్రాలతో అన్ని ప్రాంతాలలో చేయించడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. గత నెల 25 నుండి ఈ నెల పదో తారీకు వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఈ ప్రత్యేక శానిటేషన్ ప్రోగ్రాం కింద కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను గత నెల 25 నుండి ఈ నెల 10 వరకు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి-2 కార్యదర్శి బాపూజీ,గూడెం కొత్తవీధి-1 కార్యదర్శి వి.సూర్య పాల్గొన్నారు.

## సికిల్ సెల్, డెంగ్యూ, మలేరియా, పై అవగాహన...!

**ఐటీడీఏ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై కళాజాతర**



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 5:**

మండలంలోని సికిల్ సెల్ మలేరియా డెంగ్యూ వ్యాధులపై ఐటిడిఏ ఆధ్వర్యంలో కళాజాతర నిర్వహించారు. సోమవారం మండలంలోని డౌనూరు పిహెచ్సి పరిధిలో స్థానిక సర్పంచ్ పుటిక భవాని, వైద్యాధికారులు లలిత వరప్రసాద్ ఆధ్వర్యంలో గిరిజనులకు సికిల్ సెల్ మలేరియా డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. పాడేరు ఐటీడీఏ నుంచి వచ్చిన కళాజాతర బృందం ఈ వ్యాధులపై గిరిజనులకు వచ్చే అంటువ్యాధులు ఎలా సోకుతాయి అనే దానిపై గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేష్మ, సింహాచలం, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంఘ కాపరి(పాస్టర్) తీవ్ర గాయాలు

**చింతపల్లి ఆగస్టు 05 పెన్ పవర్**



అవగాహనా రాహిత్యం వల్ల తరచూ ద్విచక్ర వాహనాల ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో పలువురు గాయాల పాలయ్యారు. గ్రామస్తులు అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. మండలంలోని రాజుపాకలు-లబ్బంగి రహదారిలో ఎదురెదురుగా ప్రయాణిస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో క్రీస్తు సంఘ కాపరి(పాస్టర్) ఉల్లి లక్ష్మయ్య తీవ్రంగా గాయపడ్డాడు. లోతుగెడ్డ జంక్షన్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఆదివారం మధ్యాహ్నం తాజంగి గ్రామంలో క్రీస్తు దేవాలయంలో ప్రసంగించి స్వగృహానికి ద్విచక్రవాహనంలో తిరిగి వస్తున్నాడు.అదే సమయంలో రాజుపాకలు గ్రామం నుంచి లంబసింగికి గ్రామానికి మరో ఇద్దరు గిరిజనులు ద్విచక్రవాహనంలో వెళుతున్నారు. ఎదురెదురుగా ప్రయాణిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు లబ్బంగి మలుపు వద్ద ఢీకొన్నాయి.ఈ ఘటనలో లక్ష్మయ్య తీవ్రంగా గాయపడగా మరో వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు గిరిజనులు స్వల్పంగా గాయపడ్డారు.తీవ్రంగా గాయపడిన లక్ష్మయ్య ను అంబులెన్స్ లో నర్సీపట్నం ప్రాంతీయ వైద్యాలయంకు తరలించారు.వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీ మంత్రం జరిపిన ఐసిడిఎస్, అల్లూరిజిల్లా అధికారిణి

**చింతపల్లి ఆగస్టు 05 పెన్ పవర్**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి రమణి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 25 మంది గర్భిణీ స్త్రీలకు అల్లూరి జిల్లా పిడి సూర్య కుమారి సిడిపిఓ రమణి అంగన్ వాడి సూపర్ వైజర్స్,కార్యకర్తలు శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఏ టి డబ్ల్యూ జయ నాగ లక్ష్మి,ఎస్ ఐ వెంకట రమణ,ఈ ఓ ఆర్ డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## అధిక సంఖ్యలో జనసేన పార్టీ క్రియోశీలక సభ్యత్వాలు

**అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ మెంబర్ గొర్లె వీర వెంకట్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5**

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు చేసుకోవడానికి ఆగస్టు 5వ తారీఖు సోమవారం తో ముగిసాయని ఆ పార్టీ అరకులోయ పార్లమెంట్ వర్కింగ్ కమిటీ మెంబర్ గొర్లె వీర వెంకట్ తెలిపారు.గత జూలై 18 వ తారీకు తో మొదలైన సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఆగస్టు 5 వరకు జరిగాయి. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన తో మొదలైన ఈ కార్యక్రమం పాడేరు నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ వంపూరు గంగయ్య ఆదేశాలు సూచనలతో క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియ వేగవంతంగా జరిగిందన్నారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని గూడెం కొత్త వీధి మండలంలో 500 కు పైగా జనసేన కార్యకర్తలు, నాయకులు వీర మహిళలు క్రియోశీలక సభ్యత్వాలు నమోదు చేసుకోవడం శుపరిణామం. ఈ సంఖ్యను ముందు ముందు ఇంకా అధికంగా చేసేందుకు కృషి చేస్తామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని మండలాలలోనూ జనసేన పార్టీ క్రియోశీలకంగా ప్రజల ముందుకు వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ఆ పార్టీ గిరిజన నేత వంపూరి గంగులయ్య నేతృత్వంలో ముందుకి వెళ్లడం జరుగుతుందని ఏజెన్సీ ప్రాంతంలో జనసేన పార్టీ మరింత బలోపేతం చేసే విధంగా కదలడం జరుగుతుందని ఇందుకు ప్రతి జనసేన క్రియోశీలక సభ్యులు తమ వంతు బాధ్యతలు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని జనసేన నేత వి. గంగులయ్య ఆదేశాల ప్రకారం జనసేన భావాలు అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు కలిగిన పార్టీ క్రియోశీలక సభ్యులు ముందుకి రావడం గర్వించదగ్గ విషయమని అలాగే ముందు ముందు పార్టీ మరింత ప్రజల్లో చొచ్చుకుపోయే విధంగా కార్యక్రమాలు గంగులయ్య నేతృత్వంలో రూపొందించడం జరుగుతుందని దానిని అన్ని మండలాలలోనూ అమలు చేయడం లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆ పార్టీ అరకులోయ పార్లమెంటు వర్కింగ్ కమిటీ సభ్యుడు గొర్లె వీర వెంకట్ తెలిపారు.

## అస్వస్థతకు గురైన ఉల్లి సీతారామును పరామర్శించిన జనసేన నాయకులు



**స్టాఫ్ రిపోర్టర్:పాడేరు/గూడెం కొత్తవీధి/ చింతపల్లి,పెన్ పవర్, ఆగస్టు 5**

అస్వస్థతకు గురై చింతపల్లి కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామును అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్ పలువురు జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గూడెం కొత్తవీధి మండల కార్యదర్శి గడుతూరి పరమేశ్వర రావు, నాయకులు రఘు వంశీ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువుకి తల్లిపాలే అమృతం

**ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి**






గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5:గూడెం కొత్తవీధి మండలంలోని ంతాడ పంచాయతీ ఉభపొలం అంగన్వాడీ కేంద్రం పరిధిలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు సిడిపిఓ ఎ.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆ కేంద్ర పరిధిలోని గర్భవతులు, బాలింతలు వారి భర్తలు,అత్తలుకు సీడీపీఓ అవగాహన కల్పించారు. నవజాత శిశువుకి తల్లి పాలు అమృతం అని,పుట్టిన గంట లోపు ముర్రుపాలు ప్రతి బిడ్డకి పట్టించాలని అందులో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని తల్లి పాలల్లో ప్రోటీన్,కార్బోహైడ్రాట్లు క్రొవ్వు పదార్థాలు,విటమిన్స్ ఏ, బి,సి,ఈ ఉంటాయని తెలిపారు.తల్లి పాలు తాగే పిల్లల్లో శారీరక,మానసిక వికాసం ఎక్కువగా ఉంటుందని తెలివి తేటలు ఎక్కువగా ఉంటాయని,6 నెలల వరకు పిల్లల పెరుగుదలమరియు అభివృద్ధికి ఉత్తమమైన ఆహారం తల్లిపాలు అని తెలియచేయటమైనది. గర్భవతులు,బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం గూర్చి వివరించారు. కుటుంబసభ్యులు కూడా వారి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించటమైనది. అనంతరం ప్రసవం అయ్యి 15 రోజులు ఐన బాలింత గృహాన్ని సందర్శించి ఆమె తల్లిపాలు ప్రతి 2 గంటలకి పట్టించాలి అని శిశువుకి పాలు పట్టించే పోసిషనింగ్ గూర్చి ఆమె తీసుకోవాల్సిన ఆహారం గూర్చి బాలింత కి ఆమె భర్త కి కుటుంబ సభ్యులకు తెలియచెప్పటమైనది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ డి.మోహిని,ఆశ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 36 వేల విలువగల టేకు, బండారు, గన్నర పట్టివేత...!

**అక్రమంగా కలప స్థావరంపై పారెస్ట్ అధికార్లు దాడులు.**



**27గన్నర టేకు దుంగలు స్వాధీనం.**




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 5:**

అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధం చేసిన కలప స్థావరం పై దాడి చేసి 27 దుంగలను స్వాధీనపర్చుకున్నట్టు పెదవలస అటవీ రేంజ్ అధికారిణి శివరంజిని తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలం కాకరపాడు బీట్ పరిధిలో సోలాబ్ జీడీతోట సమీపంలో అక్రమంగా రవాణా చేసేందుకు కలప సిద్ధం చేసినట్టు ముందస్తు గా సమాచారం అందినట్టు రేంజర్ తెలిపారు. దింతో సోమవారం ఆయా ప్రాంతం లో పర్యవేక్షణ చేసి తనిఖీలు చేయగా సోలాబ్ దగ్గర లో తోట లో నిల్వ చేసిన 14 గన్నర, 11టేకు, 2బండారు జాతికి చెందిన కలప దుంగలు లభ్యం అయినట్టు రేంజర్ శివరంజిని తెలిపారు. వీటి విలువ సుమారు 36 వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో కాకరపాడు ఇంచార్జి పారెస్ట్ సెక్షన్ అధికారి నూకరాజు, బీట్ ఆపిసర్లు మండి భూషణం,రమణ తో పాటు, బెస్ క్యాంప్, స్టైకింగ్ ఫోర్స్ సిబ్బంది జీవన్ కుమార్, చిన్న, సత్తిబాబు ,భాగ్యరాజ్ పాల్గొన్నట్టు రేంజర్ శివరంజిని తెలిపారు. పట్టుకున్న కలప స్థానిక కలప డిపో కు తరలించినట్టు తెలిపారు.


# ఎమ్మెల్యే కొండయ్యకు ఆర్య వైశ్యుల ఆత్మీయ సన్మానం


**చీరాల, ఆగస్టు 05,పెన్ పవర్**

కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో, ఎమ్మెల్యే కొండయ్య కు,ఆ త్మీయ సన్మాన కార్యక్రమాన్ని, ఆర్యవైశ్యులు అత్యంత ఘనం గా నిర్వహించారు.తొలుత ము ఖ్య అతిథి చీరాల శాసన సభ్యు లు మద్దులూరి మాలకొండయ్య ను, నల్ల గాంధీ బొమ్మ దగ్గర నుండి, కిరాణా మర్చంట్స్ క ళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీగా ఊరేగిస్తూ, ఘనస్వా గతం పలికారు. అనంతరం జరి గిన కార్యక్రమంలో, ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారా నికి, కృషి చేస్తానని హామీ ఇ చ్చారు. అన్ని వర్గాల సంక్షేమ మే ధ్యేయంగా, పరిపాలన సాగిస్తానన్నారు. అనంతరం ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే ని, గజమాలతో సత్కరించి, పూల కిరీటం ధరింపజేశారు. కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమా మహేశ్వరరావు, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరా వు, కౌతవరపు జనార్ధన్, సభా ధ్యక్షులు పొత్తూరి సుబ్బయ్య, బాలకృష్ణ, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, ఆర్ కె నాయుడు, చీరాల మున్సిప ల్ కౌన్సిలర్లు,తెలుగుదేశం, జన సేన, బిజెపి పార్టీలనాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## బీదలక్ష్మానంద స్వచ్ఛంద సామాజిక సేవలకు ఆత్మీయ సన్మానం



**కావలి పెన్ పవర్ ఆగస్టు 5**

శ్రీ పొట్టి శ్రీరాములు కావలి నియోజకవర్గం బోగోలు మండలంలోని తాళ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ రక్తదాన చైతన్యకర్త ,లైవ్స్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మరియు బిట్రగుంట గ్రామ సర్వేయర్ గా పని చేయుచున్న బీద లక్ష్మానంద కావలి డివిజన్ పరిధిలో 2012 నుండి లైవ్స్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ సభ్యుడుగా మరియు కావలి రెడ్ క్రాస్ మెంబర్గా చేస్తున్న సామాజిక సేవను గుర్తించి శ్రీకాళహస్తి పట్టణం కి చెందిన యువతరంసేవా సమితివారు 10వ వార్షికోత్సవ సందర్భంగా వసుదైక కుటుంబం అనే వేదికగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన స్వచ్ఛంద సేవకులతో బీద లక్ష్మనంద కి శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మన్ రమేష్ బాబు చేతుల మీదుగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ, సామాజిక సేవలో తనకు తోడ్పడిన ప్రతి ఒక్క ఆత్మీయ మిత్ర బృందానికి, వాలంటీర్లకు ఈ ఆత్మీయ సన్మానం అంకితం అని, మరియు ఈ ప్రోత్సాహంతో సమాజం మీద తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. తన సేవలు గుర్తించి ఆత్మీయ సన్మానం చేసిన శ్రీకాళహస్తి టీం యువతరం సేవా సమితి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేర్నమిట్ట ప్రాంగణాన్ని సందర్శించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి.....

*ప్రాంగణ వివరాలు వి.సి.కి తెలిపిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు..*




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,5**

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పేర్నమిట్ట ప్రాంగణాన్ని ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి సోమవారం సాయంత్రం సందర్శించారు.సదరు ప్రాంగణం ప్రాంగణం లో ఉన్న భవనాన్ని,ఖాళీ స్థలాన్ని పరిశీలించారు.ప్రస్తుతం ఉన్న భవనం లోని గదులు పరిపాలన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏ విధంగా కేటాయించాలనే విషయాన్ని వి.సి ప్రొఫెసర్ మూర్తితో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు చర్చించారు.నిధులు మంజూరు అయినట్లయితే ప్రస్తుతం ఉన్న భవనం పైన మరొక భవనాన్ని నిర్మించి నట్లయితే పరిపాలన అధికారులకు ఎటువంటి ఇబ్బందులూ కలుగకుండా ఉంటాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన భవనాలు నిర్మించేందుకు అనువైన స్థలాలతో బాటుగా క్రీడా ప్రాంగణాన్ని కూడా పరిశీలించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి వెంట రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షణ్ముఖ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రావణ మాసం వచ్చేసింది

### ఈ నెలలో చేసే చిన్న కార్యం అయినా అనంతమైన ఫలితాన్నిస్తుందంటారు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 5**

చాంద్రమానాన్ని అనుసరించి ఉన్న 12 నెలల్లో ఐదోది, అత్యంత పవిత్రమైనది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రవణం నక్షత్రంలో సంచరించడం వల్ల శ్రావణం అనే పేరొచ్చింది.

శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ శ్రావణమాసం పూజలు, నోములు, వ్రతాలు, ఉపవాసాలతో నెలమొత్తం భక్తి భావంతో నిండిపోతుంది. కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుడి జన్మ నక్షత్రం శ్రవణం..అందుకే ఈ మాసం అత్యంత విశిష్టమైనది అని భావిస్తారు. ఈ నెలలో చేసే చిన్న కార్యం అయినా అనంతమైన ఫలితాన్నిస్తుందంటారు పెద్దలు.

05 సోమ వారం నుండి మొదలై సెప్టెంబరు 03. మంగళ వారం వరకు ఉశ్రావణమాసం ఉంటుంది

ఈ శ్రావణమాసంలో 4 శుక్రవారాలు వస్తాయ09.08.2024 శుక్రవారం16.08.2024 శుక్రవార23.08.2024 శుక్రవార 30.08.2024 శుక్రవారాలు 16 న విశేషంగా వరలక్ష్మి వ్రతం ను మహిళాలు ఆచరిస్తారు వాయనాలు ఇస్తారు.

**ఈ మాసంలో పండుగలు..:** 08.08.2024 గురువారం నాగుల చవితి (ఉపవాసం)

09.08.2024 శుక్రవారం నాగుల పంచమి 15.08.2024 గురువారం స్వాతంత్ర్య దినోత్సవం

16.08.2024 శుక్రవారం వరలక్ష్మి వ్రతం 19.08.2024 సోమవారం రాఖీ పౌర్ణమి

27.08.2024 మంగళ వారం శ్రీ కృష్ణాష్టమి.

సెప్టెంబరు 03 మంగళవారం శ్రావణమాసం ఆఖరి రోజు...అమావాస్య..

సెప్టెంబరు 04 బుధవారం నుంచి బాధ్రపదమాసం ప్రారంభం అవుతుంది.

దక్షిణాయనంలో అత్యంత ఫలప్రదమైన నెలల్లో శ్రావణం ఒకటి. శివ, కేశవుల బేధం లేకుండా పూజించే మాసం ఇది. ఈ నెలలో వచ్చే సోమవారాలు పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైమనవి. సాధారణంగా శివయ్యకు సోమవారాలు ప్రత్యేకం. కార్తీకమాసం, శ్రావణంలో వచ్చే సోమవారాలు మరింత ప్రత్యేకం. ఈనెలలో సోమవారం రోజు రుద్రాభిషేకం, బిల్వార్చన చేస్తే అత్యంత శుభప్రదం అంటారు పండితులు. ఈ మాసం లో వచ్చే సోమవారాలలో పార్వతి దేవి కి కుంకుమ పూజ చేస్తే మంచిదని విశ్వసిస్తారు. వివాహితులకు అత్యంత ప్రత్యేకం. కొత్తగా పెళ్లైన అమ్మాయిలు ఈ నెలలో మంగళగౌరీ వ్రతం చేసుకుంటే దాంపత్యంలో సుఖసంతోషాలుంటాయని విశ్వసిస్తారు. భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించి శ్రావణమాసంలో వచ్చే మంగళవారాల రోజుల్లో ముత్తైదువులకు తాంబూలం సమర్పిస్తారు. శ్రీ కృష్ణుడు ద్రౌపదీకి...నారదుడు సావిత్రీదేవికి ఉపదేశించిన వ్రతం ఇది. కొన్ని ప్రాంతాల్లో పెళ్లికాని పిల్లలు కూడా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.

శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీవ్రతం ఆచరిస్తారు. శ్రావణశుక్రవారం రోజు సిరులతల్లిని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, భోగభాగ్యాలు కలుగుతాయని, సుమంగళియోగం కలుగుతుందని నమ్మకం. డబ్బు, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, సంతోషం, శాంతి, బలం...వీటిని అష్ట శక్తులని అష్టలక్ష్ములుగా పూజిస్తారు. ఈ శక్తులన్నీ సక్రమంగా ఉన్నప్పుడే ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయి. శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన శుక్రవారం పూజిస్తే..ఇవన్నీ చేకూరుతాయని శ్రీసూక్తంలో చెపుతోంది. అష్టలక్ష్ములలో ప్రత్యేకమైన వరలక్ష్మీదేవిని శ్రావణ శుక్రవారం రోజు ఆరాధిస్తారు. ప్రాంతాలను బట్టి ఆరాధించే పద్ధతులు మారినా...సకల శుభకరం వరలక్ష్మీ వ్రతం.

శ్రీనివాసుడి జన్మ నక్షత్రం శ్రవణం కావడంతో...ఈ నెలలో వచ్చే శనివారాలు శ్రీ వేంకటేశ్వరుడికి మరింత ప్రీతిపాత్రం. ఈ రోజుల్లో వేంకటేశ్వరుడి ఆరాధన ఎంతో పుణ్యప్రదం. మీ ఇంటి ఇలవేల్పుని పూజించడం సర్వశుభాలను చేకూరుస్తుంది. శ్రావణ శనివారాలలో ఉపవాసం ఉండి శ్రీవేంకటేశ్వరస్వామి ఆరాధన, దేవాలయ ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

## పేదల ఆకలి తీర్చడానికి సిద్ధమవుతున్న అన్నా క్యాంటీన్

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 5**

గిద్దలూరు పట్టణంలోని తహాశిల్దార్ కార్యాలయం వద్ద గల పాత అన్న క్యాంటీన్ ను నూతన రంగులతో ఆగస్టు 15న ప్రారంభించడానికి సర్వం సిద్ధం చేస్తు తుందిమెరుగులు దిద్దుతున్నారు ఈ క్యాంటీన్ ను శాసన సభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి ప్రారంభిచనున్నారు. గిద్దలూరు మండలంలో చుట్టుపక్కల గ్రామాలు ఎక్కువగా ఉండడంతో పట్టణానికి వచ్చిన రైతులు రోజువారి కూలీలు పట్టణానికి రావడం జరుగుతుంది మధ్యాహ్నం భోజనం చేయాలన్న కనీసము 80 రూపాయలు అవుతుందని భావనతో దీన్ని ఏర్పాటు చేస్తున్నారు గత తెలుగుదేశం హయాంలో ఈక్యాంటీన్ ను ముత్తుముల ఆశోక్ రెడ్డియే ఏర్పాటు చేయించారు అప్పట్లో అన్నా క్యాంటీన్ ఎంతో మంది ఆకలి తీర్చింది కానీ ఆ తరువాత వచ్చిన వై కా పా ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లకు తిలోదకాలు విడిచింది దాంతో ఈ భవనంలో వార్డు సచివాలయం ఏర్పాటు చేశారు దాంతో భవనం మెంటేన్స్ లేక పోటంతో ప్రాంగణం దుస్థితికి చేరింది తిరిగి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా మరమ్మతులు చేసి తుందిమెరుగులు దిద్దుతున్నారు ఆగస్టు 15 నాడు అన్నా క్యాంటీన్ ప్రారంభించనున్నారు.

అన్న క్యాంటీన్లో రు 5/- రూపాయలకే ఉదయము టిఫిన్

రు 5 /- రూపాయలకు మధ్యాహ్నం భోజనము

రు 5/- రూపాయలకు సాయంత్రం భోజనము మూడు పూటల గాను 15 రూపాయలకు లభిస్తుందని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు రోజువారి కూలీలు పట్టణానికి వచ్చినప్పుడు ఐదు రూపాయలకే వారి ఆకలి తీరుస్తుంది పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## తల్లిపాలు విశిష్టతపై అంగన్వాడిలో అవగాహన కార్యక్రమం



**కావలి పెన్ పవర్ ఆగస్ట్ 5**

కావలి జనతాపేట్లోనే అంగన్వాడీ కేంద్రాలు లో తల్లి పాలు విశిష్టతపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాలకొండ రెడ్డి హాజరై మాట్లాడుతూ, అదనపు ఆహారం తీసుకుని నవమాసాలు మోసి ఆరోగ్యం అంతమైన బిడ్డకు జన్మనివ్వాలని పుట్టిన బిడ్డకు వెంటనే మురిపాలు తాపడం వలన వ్యాధినిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. అలాగే తల్లిపాలు బిడ్డకు అమృతం అని సమాజంలో తల్లిపాలు బిడ్డకు ఔషధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్లగుంట హరిబాబు అంగన్వాడి కార్యకర్త కే .సునీత, కే. స్వర్ణకుమారి ఏఎన్ఎంలు సుహాసిని ,కే. రాజేశ్వరి గర్భవతులు పాల్గొన్నారు.

## ఈ పంట మరియు సి.సి.ఆర్.సి కార్డులపై అవగాహన కార్యక్రమం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 5**

పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలోనందు, సోమవారం వీఆర్వోలకు, గ్రామ వ్యవసాయ సహాయకుల కు ఈ పంట మరియు సి సి ఆర్ సి కార్డులు పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడు తూ పంటలు వేసిన ప్రతి రైతు పొలాలను ఈ పంట నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ సాలమ్మా గారు మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డులు మీకు కేటాయించి న టార్గెట్స్ ని త్వరగా పూర్తి చేయాలనీ, ఈ పంట నమోదు జాయింట్ అజామాషి గా చేయాలనీ చెప్పడము జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో ఏఎస్ఓ ప్రియాంక దీప్తి పంట కోత ప్రయోగా లు గురించి అవగాహనా కల్పించారు. ఈ అవగాహనా కార్యక్రమం లో వీఆర్వో వి ఏ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వకార్యాలయాలకు సీఎం డిప్యూటీ సి ఎం చిత్రపటాల అందజేత



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 5**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాచర్ల పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ' ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ల చిత్రపటాలను జనసేన నాయకులు అందచేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం ' డిప్యూటీ సీఎం అహర్నిశలు కష్టపడుతూ సంక్షేమాన్ని అందిస్తూ దానితోపాటు అభివృద్ధిని కూడా ఆకాంక్షిస్తూ అధికారం చేపట్టిన 60 రోజుల వ్యవధిలోనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఇదేవిధంగా మరి ఎన్నో అభివృద్ధి పనులు అందించాలని కోరుకుంటున్నారు వారి స్ఫూర్తితో గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి మండలాలలో సుడిగాలి పర్యటన చేస్తూ గిద్దలూరుని అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్నార న్నారు ఇలానే కూటమి ప్రభుత్వమైన జనసేన బిజెపి టిడిపి కలిసికట్టుగా ముందుకు సాగాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాచర్ల మండల జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి వెంకట్రావు, వేశ పోగు చిన్న, రామకృష్ణ చారి, షేక్ రసూల్, లంక జనార్ధన్, కన్ రాజుల రాజశేఖర్, బాల కోటేశ్వరరావు, గురు శేఖర్, అలిశెట్టి విజయ్, వేల్పుల రవితేజ, సలీం , చెంచయ్య, పాల్గొన్నారు.

## పొదిలి మండల తహసిల్దార్గా కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 5**

పొదిలి మండల తహసీల్దారుగా ఎం.వి.కృష్ణారెడ్డి నియమితులయ్యారు ఈ మేరకు ఆయన సోమవారం నాడు తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా నూతనంగా తాసిల్దారుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని డిప్యూటీ తహసిల్దార్ అరుణ, ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు తో పాటు వీఆర్వోలు, సిబ్బంది శాలువా తో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి తమ అభినందనలు తెలియజేశారు.

# స్నేహితుల సహకారం మరువలేనిది

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 5**

స్నేహితుల సహాయ సహకారాలు ఎప్పటికీ మరువనని ఎవరికి ఏ పని ఉన్న తనను నేరుగా కలవవచ్చునని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాత్రి సందడి సందడిగా స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి చదువుకున్న వారంతా(1990-91, పదవ తరగతి బ్యాచ్) కార్యక్రమం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే ని ఆహ్వానించారు. ఎమ్మెల్యే తో కేక్ కట్ చేయించి, ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చదువుకునే రోజుల్లో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో సందడి చేశారు. నాగేశ్వరరావు చిన్ననాటి స్నేహితులను పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాల్య మిత్రులను ఒకేసారి కలుసుకోవడం, పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకోవడం సంతోషంగా ఉందంటూ మురిసిపోయారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, మొహమాట పడకుండా తన దగ్గరకు రావొచ్చని, ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తానని మిత్రులకు మాట ఇచ్చారు. ఎమ్మెల్యే స్నేహితులందరూ తమ కుటుంబాలతో కలిసి వచ్చి పరిచయం చేసుకోవడంతోపాటు, చివరిలో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు.








## ఘనంగా భరత్ జన్మదిన వేడుకలు




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 5**

కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ జన్మదిన సందర్భంగా కందుకూరు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేసి మంత్రి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి రాజా, ఇస్కాల సురేంద్ర, ఇస్కాల మధు, నల్లమల్లి వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మర్రిపూడి మండల తహసిల్దార్ జ్వాలా నరసింహారావు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 5**

మర్రిపూడి మండల తహసిల్దార్ గా జ్వాలా నరసింహారావు నియమితులయ్యారు ఈ మేరకు ఆయన సోమవారం నాడు తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ భూపతి తో పాటు, వి ఆర్ ఓ లు, కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ భూపతి ని కలసి తమ అభినందనలను తెలియజేశారు.

## రైతులకు మిరప పంటలో శాస్త్రీయ పరంగా నారు పెంపకంపై శిక్షణ




**లింగసముద్రం పెన్ పవర్, ఆగస్టు 5**

కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. జి. ప్రసాద్ బాబు ఆద్వర్యంలో లింగసముద్రం మండలంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో ఎస్.సి. రైతులు, రైతు మహిళలకు మిరప పంటలలో నారు పెంపకం పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మిరప నారును ప్లాస్టిక్ ట్రేలలో కోకోపిట్ ను వానపాముల ఎరువును, ట్రైకోడర్మా విరిడే కలుపుకొని విత్తుకోవడం ద్వారా నాణ్యమైన నారు తయారవుతుందని తెలిపారు. ఎకరాకు 100 గ్రాముల సంకర రకాల విత్తనం సరిపోతుందని తెలిపారు. కిలో మిరప విత్తనానికి 8 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్ ఎస్ మందును మరియు 3 గ్రాముల మాంకోజెబ్ మందును కలుపుకొని విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. 1 మీటరు వెడల్పు, 15 సెంటిమీటర్ల ఎత్తు ఉండేటట్లు ఎత్తయిన నారుమడులు చేసుకొని మధ్యలో 30 సెం.మీ. కాలువలు తీయాలి. విత్తనంతో పాటు సెంటు నారుమడికి 80 గ్రా. ఫిప్రోనిల్ గుళికలను వాడినచో రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. నారుమొలకెత్తిన 9వ, 15వ రోజు లీటరు నీటికి 3గ్రా కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే నారు నాటే పొలాల్లో జనము లేదా జీలుగ వంటి పచ్చిరొట్ట పైర్లను చల్లికొని పూతదశలో కలియదున్నుకోవడం ద్వారా నేలలో సేంద్రియ కర్బణం పెరిగి మిరపలో అధిక దిగుబడి తీయచ్చుని తెలిపారు. అలాగే వలెటివారి పాలెం మండలంలో హరిపుత్ర కూరగాయలు, తృణ దాన్యాల రైతు సంఘం యొక్క విక్రయకేంద్రాన్ని పరిశీలించి వారికి కూరగాయాలలో విత్తనోత్పత్తిలో మెళకువలను తెలియజేసారు. అలాగే మిరప నారు పంపకంలో శాస్రీయ సలహాలు సూచనలను తెలియజేసారు. ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, ఇంజనీర్ వివేక్, మైరాడా ఎన్జీవో సభ్యులు మల్లికార్జున పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే పిల్లలకు ఆరోగ్యం




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 5**

తల్లిపాలతోనే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని కందుకూరు అర్బన్ సెక్టార్ బి సూపర్వైజర్ లక్ష్మి దేవమ్మ అన్నారు. తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా పట్టణ పరిధిలోని దూబగుంట గ్రామంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు 5వ రోజు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలకు ఇచ్చే పౌష్టిక పదార్థాలతో ఎంతో అందంగా అలంకరించారు. సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు ఇవ్వటం వలన పిల్లలు ఎటువంటి అనారోగ్యం పాలు కాకుండా దృఢంగా ఉంటారని ఆమె అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా బాధితులకు గర్భవతులకు ఇచ్చే పౌష్టికాహారం గురించి క్షుణ్ణంగా వివరించారు. తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వటం వలన రొమ్ము క్యాన్సర్ వంటి రోగాలతో పాటు పలు అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఉండటం జరుగుతుందన్నారు. పిల్లలకు అమృతం వంటి తల్లిపాలను తమ పిల్లలకు ఇవ్వడం వలన తమ అందచందాలు తగ్గుతాయని అపోహలో కొంతమంది పిల్లలకు పాలు ఇవ్వడం మానేస్తున్నారని అటువంటి తల్లులకు తల్లిపాల వలన కలిగే లాభాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.మాధవి, ఎం.బేబీ ఝాన్సీ, డి.అనూష, షేక్. నసీమా, షేక్. శంషాద్, బి.ఈశ్వరమ్మ, ఎం. అంజలి, జి.చెంచురత్నం, వై.స్వాతి, బి.సునీత, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉప కులపతిని మర్యాద పూర్వకంగా కలిసిన పలు కళాశాలల యాజమాన్యాలు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 5**

ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి నూతనంగా ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా నియమింపబడి బాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తిని సోమవారం పలు కళాశాలల యాజమాన్యాలు కలిసి శుభాకాంక్షలు తెలియ జేయడంతో పాటు ఘనంగా సత్కరించారు.ఒంగోలు లోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల చైర్మన్ డాక్టర్ కె.నరసింగ రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సి.వి.రామకృష్ణా రావు, పాలక మండలి సభ్యులు బత్తిన మహేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నటరాజ్ , ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కాటా వెంకటరెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింగ రావు ప్రత్యేకంగా తయారు చేయించిన బోకేను ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తికి అందజేసి ఘనంగా సన్మానించారు. వీరితో పాటుగా కందుకూరు లోని వివేకా విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, వివేకా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, పొదిలి లోని షామ్స్ ఉలూమ్ విద్యా బోధన కళాశాల చైర్మన్ జాఫర్ ఆలీ తదితరులు కలిశారు. అనంతరం విద్యా సంస్థల యజమానులు పలువురు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం యూనివర్సిటీ అధికారులు, అన్ని శాఖల అధిపతులు, ఉద్యోగులు, సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు. చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలోని ఉమ్మడి కూటమి ప్రభుత్వం విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం తప్ప కుండా నిధులను మంజూరు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం తాము కూడా అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తామని తెలియ జేశారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉద్యోగులు, సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ కళాశాలల యాజమాన్యాలకు, సిబ్బందికి నేరుగా, ఫోన్ ద్వారా కానీ సేవలు అందిస్తున్నారని పలు కళాశాలల ప్రదానాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలు కళాశాలల యాజమాన్యాలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబును మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడారు.

## శ్రావణమాసంలో ప్రతిరోజూ పండుగే

# ప్రారంభమైన శ్రావణమాసం

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల ఆగస్టు 5**

ఎక్కడన్నా ఒక రోజు ప్రత్యేకం కావొచ్చు. ఒక వారం ప్రత్యేకం కావొచ్చు. కానీ శ్రావణ మాసంలో ప్రతి రోజూ పండుగే. ప్రతి వారమూ విశిష్టమే. ఎందుకంటే.. విష్ణు మూర్తి జన్మ నక్షత్రం శ్రవణ అని అంటారు. చంద్రుడు ఆ శ్రవణా నక్షత్రానికి సమీపంలో సంచరించే కాలమే శ్రావణ మాసం. స్వామి వారి జన్మ మాసం కాబట్టి సహజంగానే, లక్ష్మీ దేవికి కూడా ఈ మాసమంటే ఇష్టమని అంటారు. పైగా శ్రవణ అంటే వినడం అన్న అర్థం కూడా ఉంది కదా! ఈ మాసంలో అమ్మవారికి చేసే ప్రార్థనలను ఆమె తప్పక వింటుంది కాబట్టి ఆ పేరు వచ్చిందని కూడా అంటారు. శ్రావణ మాసం మొదలయ్యే రోజునే పవిత్రోత్సవాల పేరుతో 15 రోజులు 15 మంది దేవతలను పూజించే ఉత్సవాలు జరుగుతాయి. ఇక మాసంలోని ఒకో రోజు గడిచేకొద్దీ ఒకో పండుగా పలకరిస్తూ ఉంటుంది. పంచమి రోజున నాగపంచమి పేరుతో నాగుల ప్రతిమలని పూజిస్తారు. ఈ రోజు పాములకి హాని కలిగించేలా భూమిని తవ్వకూడదని చెబుతారు. గరుత్మంతుడు తన తల్లిని రక్షించుకునేందుకునేందుకు ఈ రోజునే అమృతాన్ని సాధించి తీసుకువచ్చాడట. పంచమి తర్వాత షష్టి రోజున సూపౌదన వ్రతం పేరుతో శివపూజనీ, షష్టి రోజున ద్వాదశ సప్తమీ వ్రతం పేరుతో సూర్యుని ఆరాధిస్తారు. ఇలా ప్రతి ఒక్క తిథిలోనూ ఏదో ఆచారమో, వ్రతమో కనిపిస్తుంది. శ్రావణమాసం విష్ణుమూర్తికే కాదు ఆయన అవతారాలలో చాలావాటికి ప్రత్యేకమే. పరాహస్వామి, హయగ్రీవుడు, కల్కి, కృష్ణుడు ఈ మాసంలోనే జన్మించారు. ఇక వినాయకునికీ, కుమారస్వామికీ రక్షా బంధనాన్ని కట్టేందుకు సంతోషిమాత అవతరించింది కూడా ఈ మాసంలోనే. ఆ రోజుని మనం రాఖీ పౌర్ణమిగా జరుపుకొంటున్నాం. ఈ రాఖీ పౌర్ణమి నాడే కొత్త జంధ్యాలు ధరిస్తారు కాబట్టి, దీనిని జంధ్యాల పౌర్ణమిగా కూడా పిలుస్తారు. ఇక ఏకాదశి అంటేనే విష్ణుమూర్తికి ఇష్టమైన రోజు, అలాంటిది శ్రావణమాసంలో వచ్చే ఏకాదశుల గురించి వేరే చెప్పాలా! శ్రావణమాసంలో వచ్చే మొదటి ఏకాదశిని పుత్రదైకాదశి అంటారు. ఈ రోజున విష్ణుమూర్తిని భక్తితో కొలిచినవారికి సంతానం కలుగుతుందని చెబుతారు. శ్రావణ బహుళ ఏకాదశినేమో కామిక ఏకాదశి అంటారు. ఈ రోజున ఉపవాసం ఆచరిస్తే ఎంతటి పాపాలైనా తీరిపోయి, పునర్జన్మ లేకుండా మోక్షం లభిస్తుందట.



శ్రావణమాసంలో తిథులే కాదు, వారాలు కూడా విశిష్టమే! ఈ నెలలోని మంగళవారాలలో కొత్తకోడళ్లు ఐదేళ్లపాటు సాగే మంగళగౌరీ వ్రతాన్ని చేసుకుంటారు. అమ్మవారి వరాలను అందుకునేందుకు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేసుకుంటారు. కొన్ని ప్రదేశాలలో శ్రావణ శనివారాలు పేరుతో ఇంటి ఇలవేల్పుని ఆరాధించడమూ కనిపిస్తుంది. శ్రావణమాసం కూడా పరమపవిత్రమట. అందుకే ఈ నెలలోని సోమవారాలు శివుని ఆరాధిస్తే విశేషమైన ఫలితం దక్కుతుంది.

## పొదిలిలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 5**

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం నాడు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు గుంటూరు న్యాయవాది బి నాగరాజు, మంగళగిరి న్యాయవాది జి గవాస్కర్ ల మీద పోలీసులు అక్రమ కేసులు బనాయించినందుకు నిరసనగా తాము విధులను బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వి రమణ కిషోర్, కార్యదర్శి షేక్ షబ్బీర్ తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఉడుముల లక్ష్మిరెడ్డి, బి సురేష్ కుమార్, టి రామమోహనరావు, జి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఏ సురేష్ కుమార్, షేక్ సలీం, కిషోర్, మహేష్ బాబు, శ్రీ హర్ష, సుజాత, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# పరమ రామభక్తుడు సంత్ తులసీదాస్

## -ఐలవరం లోతులసి దాస్ జయంతి

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 5**

శ్రావణ శుద్ధ పాడ్యమి సోమవారం హనుమాన్ చాలీసా వ్రాసిన తులసీదాస్ జయంతి కార్యక్రమం ఐలవరం శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించి హనుమాన్ చాలీసా కార్యక్రమం,భజన సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అందె రవీంద్ర(మంగళగిరి) వారి సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరమ రామ భక్తుడైన తులసీదాస్ రాముని యొక్క గొప్పతనం గురించి రామనామం యొక్క గొప్పతనం గురించి తెలియజేస్తున్న సమయం లో వారణాసిలోని రాజు మహిమలు చూపించమంటే నా దగ్గర మహిమలు లేవు రామభక్తి మాత్రమే రాముడే దేవుడు రామునికి మించిన దేవుడు లేడన్నారు.రామనామానికిమించిన నామం లేదని తెలియజేస్తే కారాగారంలో వేసారన్నారు.అప్పుడు ఆ కోటను అనేక వందల వేల కోతులు ముట్టడిస్తాయి అప్పుడు ఆ రాజు తులసీదాసుని వేడుకుని ఈ కోతుల భారీ నుండి రక్షించమని అడుగుతాడు, రామభక్తున్ని బంధించారని హనుమ నీవే వచ్చావా అని 40 దోహాలు హనుమాన్ చాలీసా చెప్పి ఆ కోతుల భారి నుండి కోటను



రక్షిస్తాడని పేర్కొన్నారు. అదేవిధంగా రామచరిత మానస్ అని రామాయణాన్ని హిందీలో వ్రాసి రామ భక్తిని ప్రచారం చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, వేల్పూరి శ్రీనివాసరావు,బట్టు వీరరాఘవయ్య, రామిశెట్టి సత్యమోహనరావు, వామనపల్లి కోటేశ్వరరావు,కొసనం భాస్కర వెంకటరమణ, కౌతరపు శివశంకర సిద్ధాంతి,సుబ్రహ్మణ్య ప్రసాద్,కోసనం వాణి, తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యం.హేరిబాబు



**ఆర్ సిఇన్ చార్జి యర్రగొండపాలెం, పెన్ పవర్ ఆగస్టు 5**

యర్రగొండపాలెం మండల తహసీల్దారుగా యం.హేరిబాబు నియమితుల య్యారు ఈ మేరకు ఆయన సోమవారం నాడు యర్రగొండపాలెం నూతన తహశీల్దార్ గా తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా నూతనంగా తాసిల్దారుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన హేరిబాబును డిప్యూటీ తహసిల్దార్ ఉప్పలపాటి విజయ్ భాస్కర్‌ల తో పాటు పలువురు వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది శాలువా తో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి తమ అభినందనలు తెలియజేశారు.

## మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,5.**

ఒంగోలులోని జాషువా కాలనీ నందు పక్షవాతంతో బాధపడుతున్న ఆనందరావు అనే వ్యక్తికి మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రి వాస్తవ్యులు ఎస్ ఎల్ జి గ్రూప్స్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి ఆర్థిక సహకారంతో బండారు వెంకట రమణ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనందరావు అనే వ్యక్తి గత ఏడు సంవత్సరాల నుంచి పక్షవాతంతో మంచం లోనే ఉంటున్నాడని అతనికి గవర్నమెంట్ ద్వారా వచ్చే పెన్షన్ తప్పితే వేరే ఎటువంటి ఆదాయం లేదని బాగా ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి రాగా వెంటనే పలు దాతలను సంప్రదించగా ఎస్ ఎల్ జి గ్రూప్స్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి ముందుకు వచ్చి మేము సైతం ఫౌండేషన్ ద్వారా వారికి నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లేడి మనోజ్ కుమార్,జయరామ్,కిషోర్, నరసింహారావు,భూపతి రమేష్ , యాదల సుధీర్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన తూనికలు కొలతల అధికారి దాడులు

### ఎనిమిది షాపుల పైన కేసు నమోదు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 05**

పట్టణములోని పలు షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన తూనికలు కొలతల శాఖ అధికారిలు సోమవారం దాడులు నిర్వహించారు . బొట్లగూడూరు ఎన్సిహెచ్ కంప్లైంట్ పైన కూల్ డ్రింక్ షాప్ నందు ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా రేట్లు విక్రయిస్తున్నారని కంప్లైంట్ రావడం జరిగినది .వెంటనే అధికారి స్పందించి ఆ యొక్క షాపులపై దాడులు నిర్వహించి . ఈ సందర్భంగా తూనికల కొలతల అధికారి మాట్లాడుతూ బొట్లగూడూర్ నందు నాలుగు షాపులకు కంప్లైంట్ రాసినట్లుగా వారు తెలిపారు . పట్టణంలోని రైస్ షాపులు, టైల్స్ షాపులు, షాపుల ,దాడులు నిర్వహించారు. పలు షాపుల పైన కేసు నమోదు చేసి పెనాల్టీ కట్టించారు అని వారు అన్నారు. ఈ దాడుల్లో తూనికల కులతల అధికారి , తదితరులు పాల్గొన్నారు.




## భట్టిప్రోలు గ్రామా భివృద్ధికి

# రూ.4 కోట్ల నిధులతో ప్రతిపాదనలు సిద్ధం

### -తూనుగుంట్ల సాయిబాబా



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 5**

వేమూరు నియోజకవర్గంలో పెద్ద పంచాయతీగా పరిగణించబడుతున్న మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామాభివృద్ధికి రూ.4 కోట్ల నిధులతో ప్రతిపాదనలు సిద్ధంచేసి వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు ద్వారా ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో సోమవారం చర్చించిన మీదట స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భట్టిప్రోలు విఠలేశ్వర నగర్ సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు రూ 40 లక్షలు,అద్దేపల్లి దళితువాడలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ 10 లక్షలు,భట్టిప్రోలు గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణమునకు రూ 10 లక్షలు వెరశి రూ 60 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణాలకు,కేంద్ర ప్రభుత్వ జలజీవన్ మిషన్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేయు పథకం కింద భట్టిప్రోలు గ్రామ పంచాయితీ రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు సంబంధించిన సుమారు 20 కిలోమీటర్ల మేర పైపులైన్ల పునరుద్ధరణకు రూ 1-50 కోట్లు,అద్దేపల్లి గ్రామంలో ఓవర్ హెడ్ నిర్మాణమునకు రూ 30 లక్షలు,భట్టిప్రోలు గ్రామ రక్షిత మంచినీటి సరఫరా పథకం పునరుద్ధరణకు రూ 75 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు కోసం స్థానిక శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ద్వారా ప్రభుత్వానికి నివేదించనున్నట్లు సాయిబాబా తెలిపారు. సాధారణ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు భట్టిప్రోలు గ్రామ అభివృద్ధికి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు గారి ద్వారా నిబద్ధతతో కృషి చేస్తానని సాయిబాబా తెలిపారు. ఈ ప్రతిపాదనలు రూపొందించటంలో గ్రామీణ నీటి సరఫరా సహాయక ఇంజనీర్ ఎన్ శివరామకృష్ణ, పంచాయతీరాజ్ సహాయక ఇంజనీర్ రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం





**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 5 :**

బాపట్ల:తల్లిపాల తోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలోని తల్లిపాల వారోత్సవాల సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పలువురు చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని చేపట్టి ఆశీర్వదించారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో ఉండే నిర్వకురాళ్ళపై ఎంతో నమ్మకంతో కేంద్రాలకు పంపిస్తున్నారని ఆటపాటలతో కూడిన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వారికి అందజేయాలని కోరారు. సమయపాలన పాటిస్తూ అంగన్వాడీ కార్యాలయాలను తెరిచి కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత పిల్లల చూసుకోవడంతో పాటు, కేంద్రాలలో ఉన్నంతసేపు సంరక్షణకు ఎంతో బాధ్యతగా ఉండాలన్నారు. ప్రధానంగా ఆయాలు చిన్నారులను ఇంటి వద్ద నుంచి తీసుకురావడంతో పాటు అంతే,బాధ్యతతో జాగ్రత్తగా చిన్నారులను వాళ్ళ తల్లుల దగ్గరికి చేర్చాలని వివరించారు.గర్భిణీలకు, బాలింతల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని వారి చెంతకు చేర్చేందుకు అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం మార్గం చూపుతానని అంగన్వాడీ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కొందరు పై చిన్న,చిన్న అభియోగాలు వస్తున్నాయని అటువంటివి రాకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించి బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ,జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,,ఎం.డి.ఓ విజయ్ శేఖర్, ఎం.ఆర్.ఓ కృష్ణ కాంత్, ఐసిడిఎస్. లక్ష్మీ పార్వతి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు నూతన ఎంపీడీవోగా ఊహారాణి





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 5**

భట్టిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి ఊహారాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో యిక్కడ ఎంపీడీవో గా పనిచేసిన జేబీవీ మల్లికార్జునరావు జులై 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయటంతో ఖాళీ ఏర్పడింది.అదే రోజు ఎంపీడీవో కార్యాలయంలో ఈవో పి ఆర్ డి గా పనిచేస్తున్న ఊహారాణి ఎఫ్ఎసి బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు తీసుకున్న ఊహారాణిని ఏవో జలజ,మరియు ఆయా శాఖల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఊహారాణి మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది మరియు మండల పరిషత్తు పాలకవర్గ సభ్యులు,ప్రజా ప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి తన వంతుగ కృషి చేస్తానన్నారు.

## తల్లి పాలే బిడ్డకు మంచి పౌష్టికాహారం

**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 5**

తల్లిపాలు ద్వారానే బిడ్డకు మంచి పౌష్టికాహారం అని సూపర్ వైజర్ రామాదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని పైరెడ్డీపాలెం సచివాలయం పరిధిలో నాగిరెడ్డిపాలెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రలలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రామాదేవి మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని, పుట్టిన గంటలో పాలు తాగించడం వల్ల బిపి,షుగర్, గర్భాశయ క్యాన్సర్, రాకుండా ఉండుటయే కాకుండా మెదడు చురుకుగా ఉంటుందని అవగాహన కల్పించారు.తల్లిపాలు బిడ్డకు ఒకే ఒక జీవనాధారం అని గేదె మరియు డబ్బా పాలు కాకుండా తల్లిపాలు ఇచ్చి బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని ఇవ్వండని అన్నారు.తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని ఆమె అన్నారు. బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్రపాటి మమత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.





# మానసిక ఆరోగ్య సంరక్షణ మౌలికసదుపాయాల పెంపుపై మాగుంట ప్రశ్న..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,5.**

దేశంలో నమోదయిన మానసిక ఆరోగ్య సంరక్షణ సలహాదారులు సంఖ్య, డిమాండు మరియు పెంపుదల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయక మంత్రి ప్రతాపరావు జాదవ్ గన్పత్రావు సమాధానం ఇచ్చారు.దేశంలో నమోదు కాబడిన మానసిక ఆరోగ్య సంరక్షణ సలహాదారులు సంఖ్య గురించి కేంద్రం ఎలాంటి నిర్వహణ చేయలేదని, రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇచ్చిన సమాచారం ప్రకారం 3,551 మంది క్లినికల్ మనస్తత్వవేత్తలు, 2,828 పునరావాస మనస్తత్వవేత్తలు మరియు 209 మంది పునరావాస అభ్యాసకులు నమోదుకాబడ్డారని తెలిపారు.జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమంలో తృతీయ సంరక్షణ భాగం క్రింద 29 సమర్థత గల సెంటర్లు మంజూరు చేయబడ్డాయని, వీటి వలన పి.జి. విభాగ విద్యార్థులకు మానసిక అగోగ్య ప్రత్యేకతల మరియు తృతీయ స్థాయి చికిత్స సౌకర్యాలపై అవగాహన పెరుగునని



తెలిపారు.దీనికి తోడు, 47 పి.జి. విభాగాలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం 19 ప్రభుత్వ వైద్య కళాశాలల మద్దతు తెలిపిందని మరియు మానసిక అగోగ్య సేవలు అందించుటకు 22 అఖిల భారత వైద్య శాస్త్ర సంస్థలతోపాటు పి.యం. జన ఆరోగ్య యోజన పథకం అందుబాటులో వున్నాయని తెలిపారు.దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో మానసిక ఆరోగ్య సేవలు పెంచుటకు ఆన్ లైన్ శిక్షణా తరగతులను ప్రభుత్వం 3 కేంద్ర మానసిక వైద్య సంస్థలలో కల్పించిందని తెలిపారు.దేశంలో మానసిక ఆరోగ్య సౌకర్యాలు అందించుటకు కేంద్ర నిధులతో 747 జిల్లాలలో జిల్లా మానషిక వైద్య కార్యక్రమాలను అమలుచేయుచున్నదని,సామాజిక మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా మానసిక రోగులకు అన్ని పరీక్షలు, మందులు, పడకలు, అంబులెన్సులు మొదలగునవి ఉచితంగా అందించబడుచున్నవని మరియు 2022 లో ప్రారంబిన జాతీయ టెలి మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద 36 రాష్ట్రాలు 53 టెలి మానస్ సెల్స్ ను కూడా ఏర్పాటు చేశాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.